Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 280 | హైదరాబాద్ | ఆదివారం 23 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# మన చదువులకు కేం'బ్రిడ్జ్'

## రాష్ట్రంలో విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యానికి ప్రతిష్టాత్మక వర్సిటీ సంసిద్ధం

- యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, స్టార్టప్‌ల అభివృద్ధికి కూడా సహకారం
- ప్రత్యేక సహకార వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంబ్రిడ్జ్ నిర్ణయం
- విశ్వవిద్యాలయ విద్యావేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం సమావేశం
- లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక రంగాల్లో భాగస్వామ్యానికి లివర్‌పూల్ ఆసక్తి
- షార్ట్ కోర్సుల నిర్వహణకు ఇంపీరియల్ కళాశాల మొగ్గు

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో లండన్‌లో పర్యటిస్తున్న తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం శనివారం ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ విద్యావేత్తలతో సమావేశమైంది. తెలంగాణలో విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చించింది.**

**హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రజాతీర్పు)**

హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలతోపాటు పరిశోధనల నిర్వహణ, యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకారం వంటి రంగాల్లో తెలంగాణ, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ కలిసి పనిచేసేందుకు ఒక ప్రత్యేక సహకార వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించాయి. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో భారత ప్రభుత్వం తరపున సేవలందిస్తున్న మార్కెటింగ్ చైర్ ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, అదే సంస్థకు చెందిన కోచైర్, 'ఫ్రూగల్ ఏఐ' సహ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ వెంకట

-2వ పేజీలో



# కృత్రిమ మేధ కాదు కృత్రిమ క్షోభ

## గ్లోబు నెత్తిన ఏఐ గుదిబండ.. దించేదెలా?

**(ఎం ఎస్ ఎస్ కరీంనగర్, ప్రజాతీర్పు) ఆగస్టు 22**

"ఒక వైపే చూడు.. రెండోవైపు చూడాలనుకోకు.. తట్టుకోలేవు" అనే సినీ డైలాగ్‌ను గుర్తు చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం రోజురోజుకూ విస్తరిస్తోంది. టెక్నాలజీ ప్రపంచానికే పరిమితమైన ఏఐ.. ఇప్పుడు సామాన్యుల నిత్యజీవితంలోకి సైతం చొచ్చుకుపోయింది. మనకు తెలియకుండానే ఆలోచనా విధానం, జీవనశైలి, పని తీరుపై తన ప్రభావాన్ని చూపుతోంది. ఏఐ అందిస్తున్న ప్రయోజనాల వెనుక దాగి ఉన్న ప్రతికూల ప్రభావాలపై నిపుణులు

-2వ పేజీలో



# సెటిల్‌మెంట్ల రాజ్యం

## కాంగ్రెస్ పాలనలో భూదందాలు

- భూభారతిపై న్యాయ విచారణ జరిపించాలి
- పీనుగులు తినేవాడు పోయి.. ఏనుగులు తినేవాడు వచ్చినట్లుంది
- సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్‌లో హైదరాబాద్ విమోచన దినోత్సవం: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రజాతీర్పు)**

కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో భూదందాలు, సెటిల్‌మెంట్ల రాజ్యం నడుస్తుందని కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి మండిపడ్డారు. భూభారతి పేరిట లక్షలాది ఎకరాల ప్రైవేటు భూములను 22 ఏ నిషేధిత జాబితాలోకి చేర్చి దందా నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. దీనిపై హైకోర్టు

-2వ పేజీలో



# ఓట్ల కోసం వందేమాతరానికి అవమానమా?

## కాంగ్రెస్ తీరుపై బీజేపీ మండిపాటు

జాతీయ పదాధికారుల భేటీలో ఏకగ్రీవ తీర్మానం

నితిన్ నబీన్ అధ్యక్షతన తొలి సమావేశం

సీడబ్ల్యూసీ తాజా నిర్ణయంపై మండిపాటు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ప్రజాతీర్పు)**

బుజ్జగింపు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ వందేమాతర గీతాన్ని అవమానిస్తోందని బీజేపీ ధ్వజమెత్తింది. వందేమాతరాన్ని రెండు చరణాలకే పరిమితం చేస్తూ ఆగస్టు 19న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) తీసుకున్న నిర్ణయాన్ని ఖండించింది. బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన నూతనంగా ఏర్పాటైన జాతీయ పదాధికారుల తొలి సమావేశం శనివారం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో వందేమాతరం ప్రతిష్టను, చారిత్రక ప్రాముఖ్యతను పరిరక్షించేందుకు 10 అంశాలతో కూడిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. వందేమాతరం గేయ విశిష్టతను

-2వ పేజీలో

# సురేఖ స్థానంలో ఆది శ్రీనివాస్‌కే మంత్రి పదవా?

## కుమార్తె వ్యాఖ్యలతో కొండా సురేఖకు రాజకీయ చిక్కుల

- చర్యలపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయంపై ఉత్కంఠ
- ప్రత్యామ్నాయంగా ఆది శ్రీనివాస్ పేరు తెరపైకి
- మున్నూరు కాపు వర్గానికి మంత్రి పదవి దక్కేనా?
- అధిష్ఠానం నిర్ణయమే తుది ఫలితాన్ని తేల్చనుంది

మంత్రి కొండా సురేఖ వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఆమె కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ అంతర్గతంగా అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.



**(నారు కట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు 22**

ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వివరణ కోరగా.. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవేనని కొండా సురేఖ వివరణ ఇచ్చినట్లు సమాచారం. అయినప్పటికీ అధిష్ఠానం తదుపరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తే.. ఆమె స్థానంలో ఎవరికి అవకాశం దక్కుతుందన్న చర్చ కూడా మొదలైంది. కొండా సురేఖ స్థానంలో కొత్తగా ఎవరిని మంత్రివర్గంలోకి తీసుకుంటారన్న చర్చలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేరు

-2వ పేజీలో



# ఎల్‌నినో ఉన్నా రెప్పపాటు కూడా కరెంట్ కోతల్లేవు

## టీజీఎస్పీడీసీఎల్ పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో ఉపముఖ్యమంత్రి భట్టి

**హైదరాబాద్, ఆగస్టు 22 (ప్రజాతీర్పు)**

'రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యానికి అనుగుణంగా విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయబోతున్నాం. పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగం అభివృద్ధికి నిరంతర విద్యుత్ సరఫరా కీలకం. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 18 వేల మెగావాట్లకుపైగా

-2వ పేజీలో



# రాహుల్‌జీ.. మౌనమేల?

## ఢిల్లీలో ఒక న్యాయం, ఇక్కడ మరో న్యాయమా?

జీవో 97పై హరీశ్‌రావు ఆగ్రహం

**సిద్దిపేట, ఆగస్టు 22 (ప్రజాతీర్పు)**

ఢిల్లీలో విద్యార్థులకు అన్యాయం జరిగితే వెళ్లి పరామర్శించిన రాహుల్ గాంధీ.. తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యార్థులపై అమానుషంగా వ్యవహరిస్తుంటే ఎందుకు స్పందించడం లేదని, రాహుల్‌గాంధీకి ఢిల్లీలో ఒక న్యాయం.. తెలంగాణలో ఇంకో న్యాయం ఉంటుందా? అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97పై హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు


-2వ పేజీలో

పల్లెల్లో 'క్యాన్సర్' గుప్పిళ్లు..

# కిరాణా కొట్లలో జోరుగా 'అంబర్, గుట్కా' విక్రయాలు

## కాసుల కక్కుర్తితో నిలువునా విషం అమ్ముతున్న వ్యాపారులు

- మత్తుకు బానిసవుతున్న యువత.. క్యాన్సర్ బారిన పడి రోడ్డున పడుతున్న కుటుంబాలు
- అధికారుల కళ్లముందే అక్రమ దందా
- పట్టించుకోని టాస్క్ ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ విభాగాలు



**నర్సంపేట రూరల్,ఆగస్టు 22 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ప్రభుత్వం అధికారికంగా నిషేధించినా.. చట్టాలు ఎంత కఠినంగా ఉన్నా.. నర్సంపేటనియోజకవర్గంపలు గ్రామాల్లో నిషేధిత అంబర్, గుట్కాల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. పల్లెల్లోని కొన్ని కిరాణా కొట్లు నిత్యవసర వస్తువుల విక్రయ కేంద్రాలుగా కాకుండా, ప్రాణాంతక మత్తు పదార్థాల

-2వ పేజీలో

# మన చదువులకు కేం'బ్రిడ్జ్'

(మొదటి పేజీ తరువాయి)

శిరీష్ గండికోట తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న అవకాశాలపై వారు సానుకూలంగా స్పందించారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను తెలంగాణ రైజింగ్ బృందం.. కేంబ్రిడ్జ్ ప్రతినిధులకు వివరించింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించింది. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంతో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూపనున్నాయి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్య, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ రైజింగ్ లక్ష్యానికి ఈ సమావేశం మరింత బలం చేకూర్చనుందని సీఎంఓ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు కె.రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ రంగాల్లో తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లివర్‌పూల్ సంస్థ ఆసక్తి చూపింది. లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు ప్రతినిధులు లండన్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. లివర్‌పూల్‌తో భాగస్వామ్యాన్ని అధికారికంగా ఖరారు చేయడానికి ఆ సంస్థ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్‌ను సందర్శించనుంది. హైదరాబాద్ సహా తెలంగాణలో షార్ట్‌టర్మ్ కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామని లండన్‌లోని ప్రతిష్టాత్మక ఇంపీరియల్ కళాశాల అధ్యక్షుడి చీఫ్ ఆఫ్ స్టాఫ్, స్ట్రాటజిక్ ఎంగేజ్‌మెంట్ విభాగం వైస్ ప్రెసిడెంట్ అమాండా వోల్తుయిజెన్ తెలిపారు. పరిశోధన రంగంలో భాగస్వామ్యం, విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై కలిసి పనిచేసేందుకు ఆసక్తి ఉందని వెల్లడించారు. లండన్‌లోని ఇంపీరియల్ కళాశాలను సీఎం సలహాదారు కె.రామకృష్ణారావు సందర్శించి అమాండా వోల్తుయిజెన్, దక్షిణాసియా, ఆస్ట్రాలాసియా ప్రాంతాల సీనియర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీతో సమావేశమయ్యారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు విచ్చేయాలని ఇంపీరియల్ కళాశాల ప్రతినిధులను ఆహ్వానించారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మెడిసిన్ (స్టెమ్), బిజినెస్ ఎడ్యుకేషన్ రంగాల్లో ఇంపీరియల్ కాలేజీ ప్రపంచంలోనే ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

# పల్లెల్లో 'క్యాన్సర్' గుప్పిళ్లు..
# కిరాణా కొట్లలో జోరుగా 'అంబర్, గుట్కా' విక్రయాలు

(మొదటి పేజీ తరువాయి)

అడ్డాలుగామారుతున్నాయి. కొంతమంది వ్యాపారులు కేవలం కాసుల కక్కుర్తితో, అమాయక ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ ఈ అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. అధికారుల కళ్లముందే ఇంత పెద్ద దందా నడుస్తున్నా, వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

### చితికిపోతున్నకుటుంబాలు


బానిసవుతున్న యువతఈ నిషేధిత మత్తు పదార్థాలకు అలవాటుపడి పల్లెల్లోని అనేకమంది నోటి క్యాన్సర్, ఇతరప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు. ఇళ్లలో సంపాదించే పెద్ద దిక్కు క్యాన్సర్ బారిన పడటంతో, వైద్య ఖర్చులు భరించలేక అనేక కుటుంబాలుఅప్పులపాలుఎ నిలువునాచితికిపోతున్నాయి. చివరికి ప్రాణాలు కోల్పోయి రోడ్డున పడుతున్న కుటుంబాల 0ఆక్రందనలు పల్లెల్లో కన్నీరు తెప్పిస్తున్నాయి. మరీ ముఖ్యంగా, రేపటి పౌరులుగా ఎదగాల్సిన పాఠశాల విద్యార్థులు, యువత ఈ వ్యసనానికి బానిసవుతుండటం పల్లెల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.

### కళ్లు మూసుకున్న అధికారులు

నిమ్మకు నీరెత్తిన నిఘాగ్రామాల్లో ఇంత బహిరంగంగా విషాన్ని విక్రయిస్తున్నా.. పోలీస్, టాస్క్ ఫోర్స్, మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు కనీసం తనిఖీలు చేపట్టకపోవడంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూళ్ల మత్తులో అధికారులుజోగుతున్నారా? లేక గుట్కా మాఫియా ఒత్తిళ్లకు లొంగిపోయారా? అనిస్థానికులుబహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. అధికారుల ఉదాసీనత వల్లే అక్రమార్కులు మరింతరెచ్చిపోతున్నారని ఆరోపిస్తున్నారు.

### ఇప్పటికైనా మేల్కొనండి పల్లెలను కాపాడండి

ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు నిద్రమత్తు వీడి, గ్రామాల్లోని కిరాణా షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాలని నర్సంపేట నియోజకవర్గం గ్రామస్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. అంబర్, గుట్కాలు సరఫరా చేసే ప్రధాన సూత్రధారులతో పాటు, విక్రయించే కిరాణా వ్యాపారులపై కఠినమైన పీడీ యాక్ట్ వంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. తనిఖీలు ముమ్మరం చేసి తమ పల్లెలను, తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



# సెటిల్‌మెంట్ల రాజ్యం

(మొదటి పేజీ తరువాయి)

సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహిస్తామన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన కార్డులపై కేంద్ర ప్రభుత్వ లోగో ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టారని మండిపడ్డారు. నిజాం పాలన నుంచి విముక్తి పొందిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది కూడా సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'హైదరాబాద్ విమోచన దినోత్సవం' (హైదరాబాద్ ముక్తి దివస్) అధికారికంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పారామిలిటరీ కవాతు, తెలంగాణ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో ఈ వేడుకలు ఘనంగా జరుగుతాయని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు దశాబ్దాలుగా ఈ ఉత్సవాలను అధికారికంగా జరుపుతుంటే, తెలంగాణలో మాత్రం గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు మజ్లిస్ పార్టీ భయంతో, ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే అధికారికంగా నిర్వహించకుండా చరిత్రను తొక్కిపెట్టాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ పాలనలో ధరణి ద్వారా జరిగిన భూ అక్రమాలను సముద్రంలో పడేస్తామ ని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు 'భూభారతి' పేరు తో అంతకంటే తీవ్రమైన దోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. పీనుగలు తినేవాడు పోయి ఏనుగులు తినేవాడు వచ్చినట్లు పరిస్థితి తయారైందన్నారు. కేవలం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే సుమారు 4 లక్షల ఎకరాల భూములను రాత్రికి రాత్రే అక్రమంగా 22ఏ (నిషేధిత జాబితా)లోకి చేర్చారని మండిపడ్డారు. ప్రభుత్వ, దేవాదాయ భూ ములు మాత్రమే ఉండాల్సిన 22ఏ లోకి దశాబ్దాలుగా మున్సిపల్ అనుమతులు పొంది, పన్నులు కడుతూ నివాసముంటున్న ప్రైవేటు ఇళ్లు, స్థలాలను ఉద్దేశపూర్వకంగా చేర్చి సెటిల్మెంట్ల పేరిట 50 శాతం వాటాలు, భారీగా లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. హైడ్రా కూడా పేదవాడికి ఒక న్యాయం, మజ్లిస్ నేతలకు మరో న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తోందన్నారు.

తెలంగాణ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండాలంటే ఆర్మీని దింపాల్సి వస్తుందని హైకోర్టు వ్యాఖ్యానించిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చన్నారు. గత 2–3 ఏళ్లలో 22 ఏలో చేర్చిన, తొలగించిన భూములపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధితులకు మం డల స్థాయి నుంచి హైకోర్టు వరకు బీజేపీ లీగ ల్ సెల్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో కాలేజీలకు చెల్లించాల్సిన సుమారు రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రులు లేదా మంత్రుల అధికారిక విదేశీ పర్యటనలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ దౌత్య నిబంధనలు, అంతర్జాతీయ భద్ర తా ప్రోటోకాల్స్ ప్రకారం నిర్ణయం తీసుకుంటుందని, ఇందులో రాజకీయ కక్షసాధింపులు ఉండవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాం నుంచే ఉన్న ఈ నిబంధనల ప్రకారం బీజేపీ మంత్రుల పర్యటనలకు కూడా పలుమార్లు అనుమతులు రాలేదని, దీన్ని రాజకీయం చే యడం తగదని హితవు పలికారు. పార్లమెంట్ గేట్ల వద్ద జరిగిన ఆందోళనల్లో ఢిల్లీ పోలీసులు ఎంతో సంయమనం పాటించారని, బాధ్యతగల ప్రతిపక్ష నేతగా వ్యవహరించాల్సిన రాహు ల్ గాంధీ యువతను రెచ్చగొట్టేలా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదిని, ఆయన దివంగత మాతృమూర్తిని కించపరిచేలా కొందరు వ్యాఖ్యానించినా, వారిని క్షమించి కేసులు ఉపసంహరించుకున్న గొప్ప మనసు మోదీది అని గుర్తుచేశారు. గ్రామాల్లో ఓటు నమోదు చేసుకోకపోతే రేషన్ కార్డులు, భూములు, ఆస్తులు, పెన్షన్లు పోతాయని సీఎం చేసిన ప్రకటనల వల్లే ప్రజలు భయపడి హైదరాబాద్ వదిలి వెళ్లారని, దీనివల్ల సికింద్రాబాద్ నియోజకవర్గంలోనే 9.35 లక్షల ఓట్లు తగ్గాయని చెప్పారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద దేశవ్యాప్తంగా పేదలకు కేంద్ర ప్రభుత్వమే 70 శాతానికి పైగా సబ్సిడీ, ధాన్యం కొనుగోలు, రవాణా, డీలర్ల కమిషన్ భరిస్తూ 5 కేజీల ఉచి త బియ్యం అందిస్తోందని తెలిపారు.

# ఎల్‌నినో ఉన్నా రెప్పపాటు కూడా కరెంట్ కోతల్లేవు

(మొదటి పేజీ తరువాయి)

పెరిగినప్పటికీ పక్కా ప్రణాళికలు, బలమైన ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలతో రెప్పపాటు కూడా కరెంట్ పోకుండా చూస్తున్నాం'అని ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పవర్ ఎగ్జిబిషన్2026ను ఆయన ప్రారంభించారు. విద్యుత్ రంగానికి సంబంధించిన ఆధునిక పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, వినియోగదారుల సేవలు, భద్రతా ప్రమాణాలు, వి ద్యుత్ సంస్థల విజయాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయన పరిశీలించారు. టీజీఎస్పీడీసీఎల్ మస్కట్‌ను ఆవిష్కరించడంతోపాటు సంస్థ విజయాలు, సేవలు, సంస్కరణలపై రూపొందించిన బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా హైడల్ విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గి అన్ని రంగాల విద్యుత్ వినియోగం రెట్టింపైనా సరఫరాలో రాజీపడటం లేదన్నారు. ఉద్యోగుల సమష్టి కృషి వల్లే నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమైందని చెప్పారు. 1912 టోల్‌ఫ్రీ సేవలు, పవర్ అంబులెన్స్ వ్యవస్థ, సాంకేతిక ఆధారిత సేవలు, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలతో అంతరాయాలు తగ్గాయని భట్టి వివరించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి.పాటిల్, ట్రాన్స్‌కో సీఎండీ డి.కృష్ణ భాస్క ర్, డిస్కం డైరెక్టర్లు బి.శివాజీ, ఎన్.నర్సింహులు, చక్రపాణి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# సురేఖ స్థానంలో ఆది శ్రీనివాస్‌కే మంత్రి పదవా?

(మొదటి పేజీ తరువాయి)

వినిపిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు మంత్రివర్గంలో అవకాశం కల్పించవచ్చున్న ప్రచారం రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. పార్టీ అధిష్ఠానం, ప్రభుత్వ పెద్దలతో సత్సంబంధాలు ఉన్న నేతగా ఆయనకు ప్రాధాన్యం ఉందని అనుచరులు పేర్కొంటున్నారు. మంత్రివర్గంలో మార్పులు చోటుచేసు కుంటే ప్రాంతీయ, సామాజిక సమీకరణాలను పరిగణ నలోకి తీసుకునే అవకాశం ఉందన్న చర్చ నేపథ్యంలో ఆది శ్రీనివాస్ పేరు తెరపైకి రావడం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ప్రచారంపై కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

### మున్నూరు కాపు కోటాలో అవకాశం?

మంత్రివర్గంలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ కూడా కొంతకాలంగా రాజకీయ చర్చల్లో ఉంది. ఈ నేపథ్యంలో అదే సామాజిక వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇస్తే సామాజిక సమీకరణాల పరంగా పార్టీకి ప్రయోజనం ఉంటుందన్న వాదన వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన వేములవాడ నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతుండటంతో పాటు ప్రభుత్వ విప్‌గా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉత్తర తెలంగాణలో పార్టీ బలోపేతం, సామాజిక సమీకరణాలు, మంత్రివర్గంలో ప్రాంతీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను అధిష్ఠానం పరిగణనలోకి తీసుకుంటే ఆయనకు అవకాశం ఉండొచ్చున్న ప్రచారం ఊపందుకుంది. కొండా సురేఖపై పార్టీ క్రమశిక్షణ కమిటీ వివరణ కోరడం, ఆమె కుమార్తె వ్యాఖ్యలపై కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరగడంతో తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. అయితే ప్రస్తుతం ఆమెను మంత్రి పదవి నుంచి తప్పిస్తారనే విషయానికి అధికారిక ధ్రువీకరణ లేదు. అలాగే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కూడా ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదు. కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనకు సంబంధం లేదని సురేఖ ఇప్పటికే వివరణ ఇచ్చిన నేపథ్యంలో అధిష్ఠానం దీనిని ఎలా పరిగణిస్తుంది? పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అన్నది కీలకంగా మారింది.

### మార్పులు జరిగితేనే స్పష్టత

ఒకవేళ కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించాలని అధిష్ఠానం నిర్ణయిస్తే.. ఆమె స్థానాన్ని భర్తీ చేసే వ్యక్తి ఎంపికలో సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఆది శ్రీనివాస్ పేరు రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఇప్పటివరకు ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఖరారైనట్లు ఎలాంటి అధికారిక సమాచారం లేదు. కొండా సురేఖపై అధిష్ఠానం తీసుకునే నిర్ణయం, దాని తర్వాత మంత్రివర్గంలో మార్పులపై సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ పెద్దల వైఖరిపైనే తదుపరి పరిణామాలు ఆధారపడి ఉంటాయి. దీంతో కొండా సురేఖ వ్యవహారం ఎటు తిరుగుతుంది? ఒకవేళ మార్పు జరిగితే ఆది శ్రీనివాస్‌కు అవకాశం దక్కుతుందా? మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లభిస్తుందా? అన్నది ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో ఆసక్తికర చర్చగా మారింది.



# రాహుల్‌జీ.. మౌనమేల?

(మొదటి పేజీ తరువాయి)

నొక్కుతుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని, సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పి జీవో 97 ఎందుకు రద్దు చేయించడం లేదని ప్రశ్నించారు. మహబూబాబాద్ జిల్లాలో ఒక సీఐ పాలిటెక్నిక్ విద్యార్థిపై దారుణంగా వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. తాను ఆర్థిక మంత్రిగా పనిచేసిన సమయంలో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ బలోపేతానికి ఒకేసారి 400 మంది కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరణ చేయగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 97 ద్వారా పాలిటెక్నిక్ వ్యవస్థను కూలదోసేందుకు చూస్తున్నట్టు ఆరోపించారు. సమస్యలపై మంత్రిని విద్యార్థులు కలిసి విజ్ఞప్తి చేస్తే.. మంత్రి స్థానంలో ఉండి తప్పును సరిదిద్దుతామని చెప్పాల్సింది పోయి.. హామీ ఇవ్వలేనంటూ మాట్లాడడం ఆయన బాధ్యతారాహిత్య వైఖరికి నిదర్శనమని అన్నారు. విద్యార్థులు అధైర్య పడొద్దని పాలిటెక్నిక్ విద్యార్థుల న్యాయ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, జీవో 97 రద్దయ్యేంత వరకు మీ వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే సెప్టెంబర్ మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు.

### లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని దాదాపు 6 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో తనను కలిసిన సర్వేయర్ల ప్రతినిధి బృందంతో ఆయన మాట్లాడారు. సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన సర్వేయర్ల పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరించిన తీరుపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఓట్ల కోసం వందేమాతరానికి అవమానమా?

(మొదటి పేజీ తరువాయి)

చాటేలా, దాని ప్రాముఖ్యతపై యువతలో అవగాహన పెంచేలా దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని తీర్మానించింది. వందేమాతరాన్ని రెండు చరణాలకే పరిమితం చేస్తూ కాంగ్రెస్ ఇప్పుడు తీసుకున్న నిర్ణయం దశాబ్దాల క్రితం ఆ పార్టీ చేసిన చారిత్రక తప్పిదాలకు కొనసాగింపేనని పదాధికారుల భేటీ అభిప్రాయపడింది. మరోవైపు, వందేమాతరానికి గేయం గౌరవాన్ని పునరుద్ధరించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కృషి చేసిందని బీజేపీ వెల్లడించింది. ఇటీవల ఆగస్టు 15న 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై పూర్తి వందేమాతరాన్ని ఆలపించారు. కానీ అదే రోజు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం పాడుతుండగా, రెండో చరణం తర్వాత ఆపేయాలని సోనియా గాంధీ సైగ చేసినట్లు బీజేపీ ఆరోపించింది. 1937 నాటి నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ రెండు చరణాలు మాత్రమే పాడే సంప్రదాయాన్ని కొనసాగించాలని ఆగస్టు 19న జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో తీర్మానించడాన్ని బీజేపీ విమర్శించింది. ముస్లిం లీగ్ లాంటి శక్తుల అభ్యంతరాలకు తలొగ్గిన నాటి మనస్తత్వమే కాంగ్రెస్‌లో నేటికీ ఉందని మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాలకు వ్యతిరేకంగా, జాతీయ గీత పరిరక్షణ కోసం పదాధికారుల సమావేశంలో బీజేపీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆగస్టు 19న సీడబ్ల్యూసీ తీసుకున్న నిర్ణయాన్ని సంపూర్ణంగా ఖండిస్తూ, పూర్తి వందేమాతరం గౌరవాన్ని పరిరక్షిస్తామని తీర్మానించింది. వందేమాతరం ఒక శక్తిమంతమైన సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదమని, శుద్ధమైన జాతీయ భావనకు ప్రతీక అని నాడు మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని నిర్ణయించింది. జాతీయ స్ఫూర్తిని రగిలించిన ఈ గీతాన్ని సంకుచిత రాజకీయాలకు వాడుకోవడాన్ని అడ్డుకుంటామని తీర్మానంలో స్పష్టం చేసింది.

### నూతన పదాధికారులతో ప్రధాని భేటీ

కొత్తగా ఎన్నికైన జాతీయ పదాధికారులతో ప్రధాని మోదీ శనివారం భేటీ అయ్యారు. కొత్త ఆలోచనలు, కొత్త దృక్పథాల సమ్మేళనంగా పార్టీని మార్చేందుకు, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతనంగా పదాధికారులను ఎంపిక చేసినట్లు వారితో మోదీ చెప్పారు. "సంస్థాగత సమావేశాలు అనేవి కొత్త ఆలోచనల సమ్మేళనంగా జరుగుతాయి. పార్టీని మరింత పటిష్టం చేసేందుకు, ప్రజలతో మరింతగా మమేకమయ్యేందుకు కొత్త నాయకులు ఇచ్చే సలహాలు, సూచనలను వినేందుకు పార్టీ సమావేశాలు జరుగుతుంటాయి. పార్టీలో కొత్త బాధ్యతలు భుజాలకెత్తుకున్న నూతన పదాధికారులతో భేటీ అద్భుతంగా సాగింది"అని వాళ్లతో భేటీ తర్వాత ప్రధాని మోదీ 'ఎక్స్'ఖాతాలో ఒక పోస్ట్‌పెట్టారు.

# కృత్రిమ మేథ కాదు కృత్రిమ క్షోభ

(మొదటి పేజీ తరువాయి)




సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "చాటీజీపీటీని అడిగి చెబుతా..", "గ్రోక్‌ను అడుగుదాం..", "జెమినీ ఏఐలో చూసేద్దాం.." అనే మాటలు ఇప్పుడు సాధారణమైపోయాయి. ఏ సమాచారం కావాలన్నా క్షణాల్లో సమాధానం చెప్పే ఏఐసేవలు ఆరు సంవత్సరాల పిల్లల నుంచి అరవై ఏళ్ల వయసువారి వరకు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థుల హోంవర్క్ నుంచి ప్రోగ్రామర్ల కోడింగ్ వరకు, వ్యాపార నిర్ణయాల నుంచి న్యాయపరమైన సమాచార సేకరణ వరకు అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది. కొత్త బంగారు లోకంలోకి ప్రపంచం అడుగుపెట్టినట్టుగా ఏఐపై ఆసక్తి పెరుగుతోంది. ఏ విషయం గురించి అడిగినా అరక్షణంలో సమాధానం ఇవ్వడం, సంక్లిష్టమైన అంశాలను సులభంగా వివరించడం, రాతలు రాయడం, చిత్రాలు రూపొందించడం వంటి సామర్థ్యాలు ప్రజలను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. దీంతో స్వయంగా ఆలోచించడం, పరిశోధించడం, సమాచారాన్ని ధృవీకరించుకోవడం వంటి అలవాట్లు క్రమంగా తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేజీ విద్యార్థి హోంవర్క్ నుంచి ఉద్యోగుల కార్యాలయ పనుల వరకు ఏఐ వినియోగం విస్తరిస్తోంది. విద్యార్థులు సమాధానాల కోసం ఏఐపై ఆధారపడుతుండగా.. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారు కోడింగ్, కంటెంట్ తయారీ వంటి పనులకు వినియోగిస్తున్నారు. వైద్యం, న్యాయం, విద్య, మీడియా, వ్యాపారం, వినోదం తదితర రంగాల్లోనూ దీని వినియోగం పెరుగుతోంది.



# రెడ్డి సంఘ భవన నిర్మాణానికి సహకరిస్తా...

## ఎమ్మెల్సీ ఎల్. రమణ.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 22.**

జగిత్యాల మండలంలోని పోరండ్ల గ్రామానికి చెందిన రెడ్డి సంఘ సభ్యులు ఈరోజు ఎమ్మెల్సీ ఎల్ రమణ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందజేసి పోరండ్ల గ్రామం రెడ్డి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ రమణ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బేతి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు రంజిత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వంగ మధుకర్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,పడిగేల గంగారెడ్డి, మహిపాల్ రెడ్డి సంఘ సభ్యులు మరియు పట్టణ కౌన్సిలర్ తోట హరీష్ బి ఆర్ ఎస్ నాయకులు దయ్యాల మల్లారెడ్డి, వొళ్ళం మల్లేశం, వొళ్ళాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల కోతపై ఎమ్మెల్సీ ఎల్. రమణ కు వినతిపత్రం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 22.**

జగిత్యాల పట్టణ పురపాలక సంఘంలో పనిచేస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్ల వేతనాలను తగ్గిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సి అండ్ డిఎమ్ఏ జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని తెలంగాణ మున్సిపల్ డిపార్ట్‌మెంట్ ఓ.ఎస్. వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ నాయకులు శనివారం ఎమ్మెల్సీ ఎల్. రమణ జగిత్యాల వారి నివాసంలో కలసి వినతిపత్రం అందజేశారు. గత కొన్నేళ్లుగా సేవలు అందిస్తున్న తమ వేతనాల్లో వర్క్ ఇన్స్పెక్టర్లకు ?7,150, కంప్యూటర్ ఆపరేటర్లకు ?4,250, డ్రైవర్లకు ?2,900 వరకు కోత విధించడం అన్యాయమని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. పెరిగిన నిత్యావసర ధరల దృష్ట్యా, ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్ ( పోర్టల్‌లో పాత వేతనాలనే నమోదు చేసి చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ శాసన మండలి సభలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కూతురు నాగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వులిసే శ్రీనివాసరావు, కోశాధికారి బోధన్ కర్ మహేష్ కుమార్,ఓర్రె నిలమోహన్, గజేందర్, అత్తార్, హమ్జద్, మనోజ్, జుంబర్తి రాకేష్, యాదగిరి, ఉదయ్,వేణు,సతీష్ గౌడ్ మరియు కార్యవర్గ సభ్యులు మరియు పట్టణ కౌన్సిలర్ తోట హరీష్,బి ఆర్ ఎస్ నాయకులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు,వొళ్ళెం మల్లేశం,గాజుల రాజేందర్,దయ్యాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంజనాద్రిలో 41 చాలీసా పారాయణం.. మహా పాదయాత్రకు శ్రీకారం

**నిజాంసాగర్, ఆగస్టు 22 (ప్రజా తీర్పు):**

నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి శివారులోని అంజనాద్రి క్షేత్రం శ్రావణమాసం రెండో శనివారం భక్తిశ్రద్ధలతో మారుమోగింది. ఈ సందర్భంగా 41 సామూహిక హనుమాన్ చాలీసా పారాయణాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు భక్తులు పాల్గొని హనుమాన్ నామస్మరణతో భక్తి పర్వాన్ని చాటుకున్నారు.తదనంతరం శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా సెప్టెంబర్ 5న ఉదయం 8 గంటలకు అంజనాద్రి క్షేత్రం నుంచి ఎల్లారెడ్డి రామాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను భక్తబృందం ఆవిష్కరించింది. అంజనాద్రి క్షేత్రం నుండి ప్రత్యేక పూజలు చేసి నర్సింగరావుపల్లి, వడ్డేపల్లి, మాగి, గోర్గల్, నిజాంసాగర్, సుల్తాన్‌నగర్, బొగ్గుగుడిసె, హసన్‌పల్లి, కల్యాంపేట్ మీదుగా యాత్ర సాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కులమతాలు, రాజకీయాలకు అతీతంగా భక్తులంతా పాల్గొని 11 అడుగులు కలిసి నడిచి మహా పాదయాత్రను విజయవంతం చేయాలని అంజనాద్రి భక్తబృందం పిలుపునిచ్చింది.

# భూ భారతి, సాదాబైనామా, ఎస్ఐఆర్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఆగస్టు 22**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూముల రీసర్వే ప్రక్రియ, భూ భారతి, సాదాబైనామా, ఎస్ ఐ ఆర్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. భూముల రీ సర్వే ప్రక్రియ, వివిధ అంశాలపై తహసీల్దార్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇప్పటికే సర్వే చేసిన గ్రామాల రికార్డులు సంబంధిత తహసీల్దార్లకు అందజేయాలని ఆదేశించారు. భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించాలని, లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు ఆయా భూముల సర్వే నంబర్ల వివరాలు జీపీఓలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా భూముల సమాచారం చేరవేయాలని తెలిపారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో నిత్యం పరిశీలించాలని సూచించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే చేసేప్పుడు అటవీ శాఖ అధికారులు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. సర్వే పూర్తి వివరాలు క్షేత్రస్థాయి, రికార్డులలో పరిశీలించిన తర్వాత మిగతా ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల గుర్తింపు, పరిరక్షణ పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్ తమ పరిధిలోని కార్యాలయ సిబ్బంది, సర్వే అధికారులతో భూముల రీ సర్వే, భూ భారతి, సాదాబైనామా, ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. కుల, ఆదాయ, ఇతర ధృవీకరణ పత్రాలు నిర్ణీత సమయంలో జారీ చేయాలని సూచించారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద జిల్లాలో నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. షెడ్యూల్ రూపొందించి.. ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్పై 'జెన్-జీ వాచ్డాగ్' నిఘా!

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 22 (ప్రజా తీర్పు)**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు పారదర్శకమైన పాలన అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నారు. నగరంలో తొలిసారిగా యువతను భాగస్వామ్యం చేస్తూ లి'జెన్--జీ విజిలెన్స్ వాచ్డాగ్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ మైత్రి హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాజేందర్రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇంజనీరింగ్ పనులు, టౌన్ ప్లానింగ్ వ్యవహారాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా 40 నుంచి 50 మందితో ప్రత్యేక విజిలెన్స్ వాచ్డాగ్ కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కమిటీలో యువ లాయర్లు, ఆర్టీఐ కార్యకర్తలు, ఐటీ ప్రొఫెషనల్స్తో పాటు ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న యువతను ఎంపిక చేస్తామని చెప్పారు. "అవినీతిని చూస్తూ ఊరుకునే పరిస్థితి ఇక ఉండదు. ప్రజల డబ్బుతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి లెక్క ఉండాలి. ప్రతి పనిపై ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండాలని రాజేందర్రావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాజేందర్రావు తెలిపారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా అందించడంతో పాటు పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. కరీంనగర్లో 22ఏ నిషేధిత భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాజేందర్రావు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కార్పొరేటర్లు గుమ్మడి రాజకుమార్, భాస్కర్ నాయక్, ఆకుల నందిని ఉదయ్, విక్రమ్ సికిందర్, కళ్లేపల్లి శారద బాలరాజు, గంట శ్రీనివాస్, సర్పంచులు కమలాకర్ గౌడ్, తిరుపతిరెడ్డి బోగొండ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారి సన్నిధిలో అలరించిన శాస్త్రీయ నృత్యం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 22.**



శ్రీ వరలక్ష్మి శుక్రవారం పర్వదిన సందర్భంగా రాత్రి జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లి నవ దుర్గా ఆలయం లో అమ్మవారి సన్నిధిలో వేద పండితులు శ్రీమాన్ నంబి నరసింహ చార్యులు మౌనిక దంపతుల కుమార్తె మౌనిక అభినయించిన శాస్త్రీయ నృత్యం ఆద్యంతం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కస్తూరి శ్రీనివాస్, అనుమల్ల చంద్రం,కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గురువు భవ్య తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# జర్నలిస్ట్ పుల్ల రవితేజ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

- జర్నలిస్టుపై దాడిని తీవ్రంగా ఖండించిన టీయూడబ్ల్యూజే హెచ్--143
- కో-కన్వీనర్ రేనుకుంట్ల శ్రీనివాస్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 21**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల, మండలానికి చెందిన ఆర్‌బీ న్యూస్ ఛానల్ రిపోర్టర్ పుల్ల రవితేజ పై జరిగిన దాడిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే హెచ్--143) కో-కన్వీనర్ రేనుకుంట్ల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.భూ సమస్యపై న్యాయం చేయాలని కోరుతూ బాధితులు చేపట్టిన ధర్నా, నిరసన దీక్ష కార్యక్రమాన్ని రవితేజ తన వృత్తి ధర్మంలో భాగంగా కవర్ చేసి, బాధితుల ఆవేదనను వార్త రూపంలో ప్రజల ముందుకు తీసుకెళ్లారని శ్రీనివాస్ తెలిపారు. అయితే ఆ వార్తను దృష్టిలో పెట్టుకుని కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో రవితేజ ఇంటికి వెళ్లి భౌతిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు రావడం అత్యంత దారుణమన్నారు. జర్నలిస్టు ఇంటిపై దాడి అంటే కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రశ్నించే గొంతుపై దాడి" అని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను కవర్ చేయడం జర్నలిస్టుల వృత్తి ధర్మమని, బాధితుల సమస్య,న్యాయబద్ధమైనదా కాదా అనేది సంబంధిత అధికారులు,న్యాయస్థానాలు నిర్ణయిస్తాయని అన్నారు. వార్తను కవర్ చేసినందుకు జర్నలిస్టుపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. మండల, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా జిల్లా కేంద్రాలు, పెద్ద మీడియా సంస్థల్లో పనిచేసే జర్నలిస్టులతో సమానంగా జర్నలిజం స్వేచ్ఛ, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రేనుకుంట్ల శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో రైతు సమస్య, భూ వివాదం, పేదల సమస్య లేదా ప్రభుత్వ కార్యాలయంలో అన్యాయం జరిగినప్పుడు ముందుగా అక్కడికి వెళ్లి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేది స్థానిక విలేకరులేనని తెలిపారు.రవితేజ దళిత జర్నలిస్టు కావడంతో ఈ ఘటనలో సామాజిక కోణాన్ని కూడా పోలీసులు పరిగణనలోకి తీసుకుని సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. దాడిలో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని నిబంధనలు వర్తించే పరిస్థితులు ఉంటే, చట్ట ప్రకారం సంబంధిత సెక్షన్లను నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, దాడికి పాల్పడిన వారెవరైనా, వారికి ఎంతటి రాజకీయ లేదా అధికార పలుకుబడి ఉన్నా చట్టం ముందు నిలబెట్టాలని అన్నారు. రవితేజకు న్యాయం జరిగే వరకు జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలు, దళిత సంఘాలు బాధితుడికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, దౌర్జన్యాలు, వివక్షకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే హెచ్--143) ఎప్పుడు వ్యతిరేకిస్తుందని,జర్నలిస్టులకు అండగా ఉంటుందని రేనుకుంట్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు.


## పబ్లిక్ నోటీస్

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా తేదీ 21-8-2026 రోజున శ్రీ ఎలుగేటి లావణ్య భర్త కృష్ణ నివాసం సిరిసిల్ల గారి నుండి తంగళ్లపల్లి గ్రామంలోని సర్వే నంబర్స్ 39,40,41/2 లోని ప్లాట్ నశీబర్ ఎఫ్-4, దీనికి హద్దులు పడమర 21 ఫిట్ల రోడ్,ఉత్తరం ఎఫ్-3 వేముల బుమేశ్వర్ ప్లాట్,తూర్పు ఈ -7 మహమ్మద్ హుస్సేన్ ప్లాట్, దక్షిణం 21 ఫిట్ల రోడ్ గలది, నా క్లాయింట్ అయిన శ్రీ వేముల బుమేశ్వర్ తండ్రి వెంకట్ నర్సయ్య నివాసం సిరిసిల్ల గారు నేటి రోజున విక్రయ ఒప్పందం చేసుకుని కొంత నగదును భయానగా ఇచ్చియున్నారు కావున ఇట్టి ప్లాట్ పై ఎవరికైనా అభ్యంతరాలు, ఆక్షేపనలు ఉంటే ఈ నోటీస్ వెలువడిన 15 రోజుల లోపు ఈ క్రింది చిరునామలో లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు, లేనిచో నా క్లాయింట్ విక్రయదారు నుండి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. తరువాత వచ్చిన అభ్యంతరాలు చెల్లనేరవు.

ఇట్లు

**గుగ్గిళ్ల నరేష్ గౌడ్**

అడ్వకేట్, సిరిసిల్ల

**Ph: 9550879121**


# నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) ఆగస్టు 22**



నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మంచిర్యాల జిల్లా కార్యదర్శి లింగం రవి విమర్శించారు. మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్‌లో శనివారం ఏఐవైఎఫ్ తాండూర్ మండల 3వ మహాసభలు మండల అధ్యక్షుడు కొండు సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన లింగం రవి ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. తెలంగాణలో రోజురోజుకూ నిరుద్యోగ యువత సంఖ్య పెరుగుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల కల్పనపై తగిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా ఉన్న ఉద్యోగ అవకాశాలను కూడా తగ్గించే పరిస్థితి ఏర్పడిందన్నారు. యువత తమ హక్కుల కోసం ప్రభుత్వాలను ప్రశ్నించకుండా కుల, మతాల పేరుతో విభజించే రాజకీయాలకు పాలకులు పాల్పడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులను మాదకద్రవ్యాలు, గంజాయి వంటి వ్యసనాల వైపు మళ్లకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. డిగ్రీలు పూర్తి చేసిన అనేక మంది యువత ఉద్యోగాల కోసం కోచింగ్ కేంద్రాల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, విద్య, వైద్యం, ఉపాధి అందరికీ సమానంగా అందేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని లింగం రవి డిమాండ్ చేశారు.

## నూతన మండల కమిటీ ఎన్నిక

మహాసభ అనంతరం ఏఐవైఎఫ్ తాండూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా సూరం సాయి రాణి, ఉపాధ్యక్షుడిగా బొందుగుల నరేష్, కార్యదర్శిగా కొండు సాయికుమార్, సహాయ కార్యదర్శిగా కర్సింగ తిరుపతి, కోశాధికారిగా రాదండి నాగలక్ష్మి ఎన్నికయ్యారు. కౌన్సిల్ సభ్యులుగా 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు భయ్యా మొగిలి, సాలి గామ సంతోష్, తాండూర్ మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, మండల కోశాధికారి పట్టి శంకర్, నాయకులు దాసరి లక్ష్మి, ముత్తే శంకర్, పులి మధునయ్య, కోడం సదానందం, గుండేటి రామచందర్, తాండూర్ సరిత, మంజుల, సుమలత, తార, సరిత, బి. లావణ్య, కే. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిని గౌరవిద్దాం సంతోషంగా బ్రతుకుదాం





- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 22**

సమాజంలో తోటి వారిని గౌరవించుకుంటూ సంతోషంగా బ్రతకాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభ కార్యక్రమానికి మంచిర్యాల కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ.వీరయ్య, శారదా దేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ కె.నిరోష, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి హాజరై గౌరవ వందనం స్వీకరించి మొక్కలు నాటిన అనంతరం 3 మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు భవనాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పక్కవారిని గౌరవించాలని, సమాజంలో గొడవలకు, కేసుల నమోదుకు మనలోని అహం ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరు ఒక్క క్షణం ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి గొడవలకు అవకాశం ఉండదని తెలిపారు. మన ధర్మాలు, గ్రంధాల ప్రకారం ప్రజలలో శాంతి లేకపోవడమే శాంతి భద్రతల విఘాతానికి ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని తెలిపారు. న్యాయస్థానాలలో కేసులలో వాయిదా కాలాన్ని తగ్గించి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రజలు చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా అందరితో స్నేహభావంతో మెలగాలని, చైతన్యవంతంగా, శక్తివంతంగా, ఆనందంగా బ్రతకాలని తెలిపారు. సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ చీకటిలో భూమి పొరల్లో చెమటోడ్చి కష్టపడి దేశానికి వెలుగులు నింపుతున్నారని, వారి శ్రమ గుర్తించదగినదని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలో అవసరమైన న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు, అందుబాటులో ఉన్నారని, కేసుల పరిష్కారంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అంతకుముందు మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్‌లోని బీబీఆర్ ఆసుపత్రిని సందర్శించిన మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగష్టు 22**

ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ బాలానగర్‌లోని బీబీఆర్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఈహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ) నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈహెచ్ఎస్ పరిధిలో అందిస్తున్న వైద్య సేవలు, లబ్ధిదారుల నమోదు వివరాలు, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈహెచ్ఎస్ లబ్ధిదారులకు మెరుగైన వైద్య సేవలు అందేలా, నమోదు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని ఆసుపత్రి యాజమాన్యం మరియు సిబ్బందికి సూచించారు.




## నర్సంపేట డయాగ్నస్టిక్ హబ్ పరిసరాల్లో గడ్డి పిచ్చి చెట్లు

**నర్సంపేట ఆగస్టు 21(ప్రజా తీర్పు న్యూస్ ):**

నర్సంపేట: ప్రజలకు వైద్య పరీక్షలు అందించేందుకు ఏర్పాటు చేసిన నర్సంపేట డయాగ్నస్టిక్ హబ్ పరిసరాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. హబ్ భవనం ఇరువైపులా గడ్డి, పిచ్చి మొక్కలు, చెట్లు విపరీతంగా పెరిగి ఉండటంతో పరిసరాలు నిర్లక్ష్యానికి గురైనట్లు కనిపిస్తున్నాయి. డయాగ్నస్టిక్ హబ్‌కు ప్రతిరోజూ వైద్య పరీక్షల కోసం ప్రజలు, రోగులు వస్తుంటారు. అలాంటి ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉన్నప్పటికీ గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో పరిసరాల్లో పిచ్చి మొక్కలు మరింత పెరిగే అవకాశం ఉందని, నీరు నిలిచే ప్రాంతాలను కూడా పరిశీలించి శుభ్రం చేయాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డయాగ్నస్టిక్ హబ్ చుట్టుపక్కల గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## టెలికాం, సైబర్ సవాళ్లకు సకాలంలో న్యాయ పరిష్కారం లభించాలి: తెలంగాణ హైకోర్టు సీజే జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

**(వినోద్, ప్రజా తీర్పు, ?హైదరాబాద్) ఆగస్టు 22**

టెలికాం, బ్రాడ్‌కాస్టింగ్, విమానాశ్రయ సుంకాలు, సైబర్ సాంకేతికతల వంటి కీలక రంగాల్లో ఎదురయ్యే క్లిష్టమైన వివాదాలను సకాలంలో, ప్రత్యేక విధానాల ద్వారా పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ స్పష్టం చేశారు. శనివారం నగరంలో "విమానాశ్రయ సుంకాలు, టెలికాం, బ్రాడ్‌కాస్టింగ్, సైబర్ రంగాల్లో వివాదాల పరిష్కార విధానాలు" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాంకేతికతతో కూడిన నియంత్రణ వివాదాలను పరిష్కరించడంలో ప్రత్యేక ట్రిబ్యునళ్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. 1997లో 'ట్రాయ్', 2000లో 'టీడీశాట్' ఏర్పాటు ద్వారా ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రధానాంశాలు: ?రాజ్యాంగ పరిధిలోనే ట్రిబ్యునళ్లు : ప్రత్యేక ట్రిబ్యునళ్లు చట్టబద్ధమైన పాలన, రాజ్యాంగ పరిధిలోనే పనిచేయాలని సీజే స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం హైకోర్టులు, సుప్రీంకోర్టుల న్యాయ సమీక్షాధికారం రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమని... ట్రిబ్యునళ్లు న్యాయవ్యవస్థకు సహాయకారిగా ఉంటూనే, న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని పేర్కొన్నారు. ఏఐ మానవ పర్యవేక్షణకు ప్రత్యామ్నాయం కాదు: సైబర్, కృత్రిమ మేధ (ఏ ఐ ) సవాళ్లపై స్పందిస్తూ... న్యాయ నిర్ణయ ప్రక్రియకు సాంకేతికత ఉపయోగపడవచ్చు కానీ, అది మానవ విశ్లేషణ, జవాబుదారీతనం స్థానాన్ని భర్తీ చేయలేదన్నారు. రూ. 5 కోట్ల వరకు సైబర్ నష్టపరిహార దావాలు: టీడీశాట్ ఛైర్‌పర్సన్ జస్టిస్ డీ.ఎన్. పటేల్ మాట్లాడుతూ... ఐటీ చట్టం ప్రకారం రూ. 5 కోట్ల వరకు ఉన్న సివిల్ నష్టపరిహార దావాలను మొదట 'నిర్దేశిత నిర్ణయాధికారి' విచారిస్తారని, వీటిపై టీడీశాట్‌లో అప్పీలు చేసుకోవచ్చని వెల్లడించారు. రూ. 5 కోట్లకు మించిన దావాలు సాధారణ సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయని వివరించారు. వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతను నేతలు నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. సామ్ కోషి, అడ్వొకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. సురేందర్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## జైపూర్‌లో ఆయుర్వేద పీజీ పరీక్ష రద్దు

జైపూర్‌లో శనివారం నిర్వహించిన ఆయుర్వేదిక్ పీజీ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేసింది. ట్రాన్స్‌పోర్టు నగర్‌లో ఉన్న సత్యసాయి పీజీ కాలేజీలో నిర్వహించిన ఈ పరీక్ష కంప్యూటర్ ఆధారంగా జరుగుతుండగా.. 20 నిముషాల తర్వాత కరెంట్ పోయింది. కానీ కొందరి కంప్యూటర్లు మాత్రం అలాగే పనిచేశాయి. ఆ సమయంలో కొందరు మాట్లాడుకుంటూ చీటింగ్‌కు పాల్పడ్డారని మహిళా అభ్యర్థులు ఆరోపించారు. ఎంతసేపటికీ కరెంట్ రాకపోవడంతో వారంతా బయటకు వచ్చి ఆందోళన నిర్వహించారు.

# జీవో 97తో పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ భస్మం..





- ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా అశ్వారావుపేటలో ప్రకంపనలు

**అశ్వారావుపేట, ఆగస్టు 22,(ప్రజా తీర్పు ) :**

పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలను చీకటిలోకి నెట్టేస్తున్న నల్ల జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు అశ్వారావుపేట మండల పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు హైవేపై భారీ రాస్తారోకో, ధర్నా నిర్వహించారు, ఈ రాస్తారోకోతో హైవేపై వాహనాలు భారీగా నిలిచిపోయి అశ్వారావుపేట అట్టుడికింది, మండల నలుమూలల నుంచి కదిలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, వందలాది మంది విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి బిడ్డలు ఎంతో కష్టపడి చదివే పాలిటెక్నిక్ విద్యను జీవో 97తో ప్రభుత్వం సమాధి చేస్తోందని భగ్గుమన్నారు, ఈ జీవో అమలైతే లక్షలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పూర్తిగా గల్లంతై వారి భవిష్యత్తు అంధకారమవుతుందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే విద్యార్థుల ఉసురు తగులుతుందని, వెంటనే జీవోను ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఉప్పెనలా మారుస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ భూక్యా ఉదయ జ్యోతి ఆధ్వర్యంలో అశ్వారావుపేట తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూక్యా ప్రసాదు, జుజ్జురపు శ్రీరామ్ మూర్తి, జూపల్లి రామారావు, గుడవర్తి వెంకటేశ్వరరావు, జాలిపల్లి శ్రీరామ్ మూర్తి, జక్కుల రాంబాబు, మందపాటి మోహన్ రెడ్డి, మోటూరి మోహన్, సాధు జోస్నాబాయి, ఆరెపల్లి గోవింద్, పాలవలస జీవన్ రావు, శెట్టిపల్లి రఘురాం, తగరం జగన్నాథం, సోమని రమేష్, బాలి కిరణ్, ఉప సర్పంచ్ సంగీతం రాజు, మాజీ సర్పంచ్ సోనీ ప్రసాద్, కౌలూరి నరేష్, గుర్రాల భరత్, కాటూరి నాగు, జక్కుల సందీప్, శ్రీకాళహస్తి, అప్పారావు, తోట వెంకటస్వామి, గెడ్డం మంగరాజు, మనోహర్, కొనాకళ్ల గంగయ్య తదితర పార్టీ శ్రేణులు, విద్యార్థి, యువజన నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థుల పోలీస్ స్టేషన్, పోస్టాఫీస్ సందర్శన

**కోరుట్ల ఆగస్టు 22 (ప్రజాతీర్పు)**

నాలుగో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు కోరుట్ల పోలీస్ స్టేషన్, పోస్టాఫీస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ విద్యార్థులతో మాట్లాడి చదువుపై పూర్తి దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. అవసరమైనప్పుడు మాత్రమే సెల్‌ఫోన్‌ను వినియోగించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాలికలు ఏదైనా సమస్య ఎదురైతే పోలీసుల సహాయం తీసుకోవచ్చని తెలిపారు. సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల విధులు, వివిధ విభాగాల పనితీరును వివరించి స్టేషన్‌ను విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్యామ్‌రాజ్, గంగాధర్, మండల విద్యాధికారి గంగుల నరేశం, పోస్టుమాస్టర్ గంగాధర్, ఉపాధ్యాయులు చాంద్ ఖాన్, వెంకటరత్నం, భాస్కర్, రాజగోపాల్, గంగారెడ్డి, రజని, మమత, శైలజ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 40 గజాల్లో 7 అంతస్తులా కొండాపూర్‌లో కుప్పకూలిన అక్రమ నిర్మాణం

**శేరిలింగంపల్లి, ఆగస్టు 22 ప్రజా తీర్పు**



కొండాపూర్, మాదాపూర్ సర్కిల్ పరిధిలోని అంజయ్యనగర్‌లో దారుణం జరిగింది. 40 గజాల స్థలంలో నిర్మిస్తున్న ఏడంతస్తుల భవనం శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా కుప్పకూలింది. పెద్ద శబ్దంతో కూలిన భవన శిథిలాలు పక్కనే ఉన్న వైట్‌ఫీల్డ్ అపార్ట్‌మెంట్‌పై పడటంతో ఆ భవనం కూడా పాక్షికంగా దెబ్బతింది. శబ్దం విని స్థానికులు, సమీప హాస్టల్ వాసులు భయంతో బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకున్నారా అని గాలింపు కొనసాగుతోంది. ప్రాణ నష్టంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. నాలా పక్కన, కేవలం 50 గజాల్లో 7 అంతస్తుల భవనానికి +ఎవీజ అనుమతులు ఎలా వచ్చాయి? టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన - రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట టౌన్ ఆగస్టు 22 ప్రజా తీర్పు**

నర్సంపేట నియోజకవర్గం,నర్సంపేటపట్టణం కమలాపురంకి మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు సోదరుడు జుర్రు వెంకన్న – శ్రీలతలి దంపతుల కుమార్తె లిఅను కు నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, జూలూరి మనీష్,బానోత్ రమేష్,అచ్చ దయాకర్,కాసుల నాగేంద్రబాబు,ప్రవీణ్,రఘు,అన్వేష్ మరియు తదితరులు పాల్గొన్నారు...



## రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ లాడ్జీలపై పోలీసుల మెరుపు దాడులు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు22**

కొనసాగుతున్నాయి. ఇద్దరు డీఎస్పీల ఆధ్వర్యంలో పట్టణాన్ని నాలుగు బృందాలుగా విభజించి వివిధ లాడ్జీల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇటీవల వేములవాడలో ఫోక్ యాక్టర్లకు సంబంధించిన ఓ వివాదం హాట్‌టాపిక్‌గా మారిన నేపథ్యంలో ఈ తనిఖీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రాజన్న ఆలయానికి నిత్యం భక్తుల రద్దీ ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా పోలీసులు చర్యలు చేపట్టారు. లాడ్జీల్లో సందర్శకుల వివరాలు, గుర్తింపు పత్రాలు, విజిటర్ రిజిస్టర్లు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించే లాడ్జీలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## దామోదర్ రాజనర్సింహ వైద్యా ఆరోగ్య శాఖ మంత్రిని మర్యాదపూర్వకం కలిసిన ప్రభుత్వ విప్ బిర్ల అయిలయ్య

**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 22 (ప్రజాతీర్పు)**

హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని మంత్రి దామోదర రాజనర్సింహకి అందజేశారు అనంతరం ఆలేరు నియోజకవర్గంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యంగా వైద్య ఆరోగ్య రంగానికి సంబంధించిన అంశాలపై ఇరువురు చర్చించారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మంత్రి దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు దామోదర రాజా సినిమా వైద్య ఆరోగ్య శాఖ సానుకూలంగా స్పందించి ప్రజాసంక్షేమానికి సంబంధించిన అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జాంగిర్ యాత్ర స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ సురపంగు శివలింగం తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గీతాంజలి విద్యార్థి అద్భుత విజయం

**నర్సంపేట టౌన్ ఆగస్టు 22 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో గీతాంజలి విద్యార్థి బి.నిశాంత్ అండర్ 16 విభాగంలో పాల్గొని లాంగ్ జంప్ పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం సాధించాడు. ఈ సందర్భంగా గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ బుద్ధి బలంతో పాటు కండబలం కలిగిన వారు అనుకున్న పనిని ఏదైనా సాధించగలరని దానికి నిదర్శనం నిరంతరం కఠోర శ్రమ చేసి కృషితో విజయం సాధించిన వారు మనకు ఆదర్శమని అలా ఎన్ని అడ్డంకులు వచ్చినా అనుకున్నది సాధించడమే ఉత్తమ లక్షణమని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.రాజేష్ మాట్లాడుతూ ప్రయత్నం అనేది మానవ జీవితాన్ని నిలిపే ఇంధనం అని ఎన్నిసార్లు ప్రయత్నించినా అది విజయం సాధించడానికి అన్న విషయాన్ని గుర్తు చేశారు మా పాఠశాల విద్యార్థి అయిన బి.నిశాంత్ క్రమశిక్షణ మరియు పట్టుదలతో ఎంతో కఠోర శ్రమ చేసి విజయం సాధించాడని ఇలాగే కష్టించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు తర్వాత కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎలాగైతే ఒక ఉపాధ్యాయుడు ఉత్తమ బోధనతో విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తాడో అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు కూడా తమలోని ప్రతిభ పాటవాలను విద్యార్థులకు నూరిపోసి విజయతీరాలకు చేరుస్తారని విద్యార్థి విజయంలో వెన్నంటి ఉండి ప్రోత్సహించి శిక్షణనిచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఓ.మహేష్ ను మరియు పథకం సాధించిన విద్యార్థిని తమ కరతాల ధ్వనులతో అభినందించారు తమ ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు కుమారుని విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## కురవి ఎస్సీ హాస్టల్ ను పరిశీలించిన దళిత నాయకులు

- నూతన భవనం నిర్మించాలని దళిత నాయకులు డిమాండ్...
- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామంటున్న దళిత రత్న దైద భద్రయ్య...



**కురవి ఆగస్టు 22(ప్రజా తీర్పు విలేఖరి)**

మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ లో జరుగుతున్న అధ్వాన్న పరిస్దితి పై వార్డెన్ తో చర్చలు జరిపిన కురవి మండల దళిత రత్న దైద భద్రయ్య,ఇరుగు వెంకన్న,కిన్నెర మల్లయ్య లు కురవి మండల కేంద్రంలోని ఎస్సీ హస్టల్ లో జరుగుతున్న అధ్వాన్న పరిస్థితి తీరును చూసి వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.విద్యార్దినీలు అసలు ఏలా తింటున్నారు,ఏలా ఇక్కడ నిద్రిస్తున్నారు అని వారు బాధపడ్డారు.వేంటనే నూతన భవణం కోసం నిధులు కేటాయించి,ప్రస్తుతం అన్ని వసతులతో కూడిన భవనంలోకి మార్చాలన్నారు.ఈ విషయం ఇక్కడి పరిస్థితి గురించి డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్.రామచంద్రునాయక్ కి లిఖిత పూర్వకంగా వివరిస్తు జిల్లా కలెక్టర్,రాష్ట్ర గిరిజన డైరెక్టర్,ఎస్సీ కమీషన్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

## విద్యుత్ షాక్ తో వ్యవసాయ బావిలో పడి రైతు మృతి

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 22**



జగిత్యాల జిల్లా మోతె గ్రామ శివారులో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు చిర్ర సత్తయ్య విద్యుత్ ప్రమాదానికి గురై వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లిన సత్తయ్యకు విద్యుత్ తీగ తెగిపడటంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం. విద్యుత్ షాక్‌కు గురై అదుపు తప్పి వ్యవసాయ బావిలో పడిపోయినట్లు స్థానికులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ ఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ఘనంగా రాజబహదూర్ వెంకటరామరెడ్డి 157వ జయంతి

- ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఆగస్టు, 22:**




హైదరాబాద్ తొలి హిందూ కోత్వాల్ శ్రీ రాజ బహదూర్ వెంకట రామరెడ్డి157వ జయంతి సందర్భంగా ఘట్కేసర్ రెడ్డి సంఘం భవనంలో సంఘం అధ్యక్షులు చందుపట్ల వెంకట రెడ్డి అధ్యక్షతన జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, సంఘ ముఖ్య సలహాదారులు సింగిరెడ్డి రాంరెడ్డి, మారం లక్ష్మారెడ్డి , కొమ్మిడి రాఘవ రెడ్డి, సంఘం మాజీ అధ్యక్షులు కొంతం రాంరెడ్డి, కట్ట జనార్దన్ రెడ్డి, సంఘం కోశాధికారి పాటి మహిపాల్ రెడ్డి, సంగం ఉపాధ్యక్షులు పలుగుల శ్రీకాంత్ రెడ్డి, సుడి శ్రీకాంత్ రెడ్డి, సంగం సంయుక్త కార్యదర్శి కంభం లక్ష్మారెడ్డి , కార్యవర్గ సభ్యులు గడీల రామచంద్రారెడ్డి , చందుపట్ల లక్ష్మారెడ్డి , బి రెడ్డి రవీందర్ రెడ్డి, సంఘ సభ్యులు, పెద్దలు, పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, పలుగుల మాధవ రెడ్డి , కొమ్మిడి అనురాధ, కొంతం అంజి రెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి , రేసు లక్ష్మారెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, కొమ్మిడి మహిపాల్ రెడ్డి , బద్దం జగన్ మోహన్ రెడ్డి , చిలుకూరి గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డ, గడీల సంజీవరెడ్డి, చందుపట్ల మహేందర్ రెడ్డి, సందుపట్ల జీవన్ రెడ్డి, కోమ్మిడి విక్రాంత్ రెడ్డి, కందుకట్ల మాధవ రెడ్డి, కందకట్ల సుదర్శన్రెడ్డి, ఆల్వా జైపాల్ రెడ్డి, మాదిరెడ్డి భగవంత్ రెడ్డి, దాసరి బాల్ రెడ్డి, బొక్క విష్ణువర్ధన్ రెడ్, కొమ్మిడి మురళీధర్ రెడ్డ వారి చరిత్ర గురించి నాయకులందరూ ప్రసంగించి వారిని స్మరించుకోవడం జరిగింది. వారి సేవలను అన్ని వర్గాలకు వారి భావితరాలకు తెలియపరచాలని సంకల్పంతో సంఘ సభ్యులందరూ ప్రసంగించడం జరిగింది. తదుపరి ఈ రెడ్డి సంఘం 21 మంది సభ్యులు, మరియు భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి, రూపా రెడ్డి మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించి ఈ జయంతి కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ.. అతి త్వరలో రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని దీనికి ప్రతి ఒక్కరు కృషి చేస్తామని వారి సహాయ సహకారాలు అందిస్తామని స్వచ్ఛందంగా తెలపడం జరిగింది.



## ఎస్సై కే. కళ్యాణి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 22 (ప్రజా తీర్పు)**

సుజాతనగర్: మండలంలో ప్రజల భద్రత, విద్యార్థుల రక్షణను దృష్టిలో ఉంచుకుని ఎస్సై కే. కళ్యాణి ఆధ్వర్యంలో పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు నిర్వహించారు. సుజాతనగర్ మండలంలోని అనుమానాస్పద ప్రాంతాలతో పాటు పాఠశాలలు, కళాశాలలు, టాపిక్ సెంటర్ల పరిసరాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు, యువత ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఆనవాళ్లు ఉన్నాయా అనే అంశాలను పోలీసులు పరిశీలించారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టి అప్రమత్తతను పెంచారు. పాఠశాలలు, కళాశాలలు, టాపిక్ సెంటర్ల వద్ద విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామని ఎస్సై కే. కళ్యాణి తెలిపారు. ప్రజలు, విద్యార్థులు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.



## మైనార్టీ బాలికల హాస్టల్‌లో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

### మెరుగైన ఆరోగ్యం కోసం యోగాసనాలు

**నర్సంపేట రూరల్, ఆగస్టు 22, ప్రజా తీర్పు ప్రతినిధి:**

నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట రోడ్డులో ఉన్న మైనార్టీ బాలికల హాస్టల్ మరియు కళాశాలలో శనివారం పల్లె దవాఖాన డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం అత్యంత ఘనంగా జరిగింది. ఈ శిబిరంలో సుమారు 300 నుండి 350 మంది విద్యార్థినులకు వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ?వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, పేద విద్యార్థినులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు నిత్యం పాటించాల్సిన పరిశుభ్రతా నియమాలపై ఆయన పలు సూచనలు చేశారు.?భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత చేతులను సబ్బు లేదా హ్యాండ్ వాష్‌తో శుభ్రంగా కడుక్కోవాలి. ?ప్రతిరోజూ తలస్నానం చేస్తూ, గోళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.?దగ్గు, తుమ్ము వచ్చినప్పుడు చేతిరుమాలు (టవల్/రుమాలు) అడ్డు పెట్టుకోవాలి మరియు ఉతికిన శుభ్రమైన దుస్తులనే ధరించాలి. ప్రతి నెల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థినుల ఆరోగ్య సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటున్నామని, ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా తక్షణమే స్పందించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆయన చెప్పారు. బాలికల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఇటువంటి వైద్య శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

**ఆకట్టుకున్న యోగా శిక్షణ**

వైద్య పరీక్షలతో పాటు విద్యార్థినుల శారీరక, మానసిక ఉల్లాసం కోసం ప్రత్యేకంగా యోగాసనాలు చేయించారు. రోజూ యోగా చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని నిపుణులు తెలిపారు. ఉత్సాహంగాయోగాసనాలు వేస్తూ విద్యార్థినులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఏఎన్ఎం , పల్లె దవాఖాన ఆరోగ్య బృందం, ఆశా వర్కర్లు మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# చార్జిషీట్ నుంచి తీర్పు వరకు టైమ్‌లైన్‌పై ప్రత్యేక దృష్టి

- మంచి పని చేయండి.. టైమ్‌లైన్‌ను పాటించండి..
- టీమ్‌వర్క్‌తోనే న్యాయపరమైన విజయాలు సాధించగలం:
- పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 22**



నేరస్తులకు శిక్షలు పడడంలో కోర్టు డ్యూటీ,కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారుల పాత్ర కీలకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ పేర్కొన్నారు. శనివారం సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ,కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసుల దర్యాప్తు, చార్జిషీట్ దాఖలు, కోర్టు విచారణ, సాక్షుల హాజరు వంటి ప్రతి అంశంలో అధికారులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా చార్జిషీట్ దాఖలుకు ముందు కోర్టు డ్యూటీ అధికారులు సీడీ ఫైల్‌తో పాటు సంబంధిత పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని తెలిపారు.విచారణకు వచ్చే ముఖ్యమైన కేసులను ముందుగానే గుర్తించి,సంబంధిత ఎస్‌హెచ్‌ఓలకు సమాచారం అందించి, సాక్షులను ట్రయల్‌కు ముందే సమగ్రంగా బ్రీఫింగ్ చేయాలని సూచించారు.ఏపీపీలు, పీపీలు, కోర్టు లైజనింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సాక్షులను విచారణ సమయంలో కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు. సమన్లు,వారెంట్లు, సీసీడీల వివరాలను ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేసి నవీకరించాలని,తీర్పు కాపీలు అందిన వెంటనే వాటిని సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.కోర్టు రికార్డులు,పోలీస్ స్టేషన్ రికార్డుల్లోని నాన్‌బెయిలబుల్ వారెంట్ల సంఖ్య ఒకే విధంగా ఉండేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని తెలిపారు. సంచలనాత్మక కేసుల ట్రయల్ షెడ్యూల్‌ను ఉన్నతాధికారులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. సాక్షులు,నిందితుల హాజరుకు అవసరమైన చోట ఈ-సమన్లు జారీ చేయాలని మేజిస్ట్రేట్లను కోరాలని,ఈ-సంతకం చేసిన ఎఫ్ఐఆర్‌లను స్వీకరించేలా మేజిస్ట్రేట్లతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. సీపీ మాట్లాడుతూ, దర్యాప్తు ప్రారంభం నుంచి చార్జిషీట్ దాఖలు,కోర్టు విచారణ,సాక్షుల హాజరు,కేసు తుది తీర్పు వరకు ప్రతి దశలో నిర్ణీత కాలపరిమితిని పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడే విధంగా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయస్థానంలో కేసులను సమర్థవంతంగా వాదించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల దర్యాప్తు లేదా కోర్టు విచారణలో ఏ దశలోనైనా అనవసర జాప్యం జరిగితే దాని ప్రభావం చివరకు పోలీసుశాఖకే నష్టం కలిగిస్తుందని సీపీ స్పష్టం చేశారు. కేసులను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయడం వల్ల న్యాయ ప్రక్రియ బలహీనపడే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి కేసు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత టైమ్‌లైన్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ బృంద లక్ష్యాలు,నిర్దిష్ట గమ్యాల సాధన దిశగా పనిచేసే వ్యవస్థ అని తెలిపారు. వ్యక్తిగత ప్రతిభతో పాటు ప్రతి అధికారి అందించే కృషి మొత్తం బృందం విజయానికి దోహదపడాలని అన్నారు.అందరూ ఒకే దిశలో, ఒకే లక్ష్యంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. "న్యాయం జరిగే కోర్టు ప్రాంగణంలో అవినీతికి ఎలాంటి స్థానం ఉండకూడదు. విధుల నిర్వహణలో ప్రతి ఒక్కరూ నిజాయితీ, పారదర్శకతను పాటించాలి" అని సీపీ అన్నారు. గత రెండు,మూడు నెలలుగా కోర్టు కేసుల పర్యవేక్షణలో గణనీయమైన పురోగతి సాధించామని,ఆ స్థాయిని కొనసాగించేందుకు మరింత క్రమశిక్షణతో, పట్టుదలతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయపరమైన విజయాలు ఏ ఒక్క అధికారి సాధించినవి కావని,దర్యాప్తు అధికారులు,కోర్టు డ్యూటీ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది,పర్యవేక్షణ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే కేసుల్లో విజయవంతమైన ఫలితాలు సాధ్యమవుతాయని సీపీ అంబర్ కిశోర్ ఝూ పేర్కొన్నారు. "మంచి పని చేయండి.. టైమ్‌లైన్‌ను పాటించండి.. బాధ్యతలను ముందుగానే అంచనా వేసుకుని పనిచేయండి. టీమ్‌వర్క్‌తోనే న్యాయపరమైన విజయాలు సాధించగలం" అని సీపీ స్పష్టం చేశారు. సిబ్బందికి వృత్తిపరంగా లేదా వ్యక్తిగతంగా ఏవైనా సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. సమర్థవంతంగా పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహకాలు తప్పకుండా ఉంటాయని పేర్కొన్నారు. పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బంది,కోర్టు లైజనింగ్ అధికారులను పోలీస్ కమిషనర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, వర్టికల్ ఇన్‌చార్జి, తాండూర్ సీఐ దేవయ్య,లైజనింగ్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ కిరణ్,సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్,ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్,ఎస్ఐ వినీత, ఐటీ కోర్ ఎస్ఐ సంతోష్,సీసీ సందీప్, కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సుభాష్ నగర్ స్టీల్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

**ఆకుల సతీష్ అండ్ టీమ్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22,ప్రజా తీర్పు**



సుభాష్ నగర్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని ఆకుల సతీష్ ఆధ్వర్యంలోని బృందం సందర్శించి పరిశీలించింది. గత 8 నెలలుగా పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ గ్రామం, అయోధ్య నగర్ చౌరస్తా నుంచి సుచిత్ర వరకు ప్రతిరోజూ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూ వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోంది. స్టీల్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేస్తే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన పరిష్కారం లభించే అవకాశం ఉందని ఆకుల సతీష్ అండ్ టీమ్ పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పత్రికా ముఖంగా కోరారు. అదేవిధంగా, బ్రిడ్జి ప్లానింగ్‌లో పలుమార్లు మార్పులు చేయడం వల్లే పనుల్లో జాప్యం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారని బృందం పేర్కొంది. అభివృద్ధి పనుల్లో రాజకీయ కారణాలతో జాప్యం జరిగితే చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలేనని వారు అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలను దృష్టిలో ఉంచుకుని జోనల్ కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి స్టీల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ అండ్ టీమ్ డిమాండ్ చేసింది. రాజకీయాలకు అతీతంగా ప్రజల సౌకర్యమే లక్ష్యంగా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి" అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, కంది శ్రీరాములు, హనుమాన్ జీ తదితరులు పాల్గొన్నారు.



## డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు తడిగొప్పుల మల్లేష్

**నర్సంపేట రూరల్, ఆగస్టు22, ప్రజా తీర్పు ప్రతినిధి:**

బహుజన ఉద్యమ నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ నర్సంపేట నియోజకవర్గ బాధ్యులు తడిగొప్పుల మల్లేష్ శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగిన బీసీ మహాసభ ల కార్యక్రమంలో అనుకోకుండా కాలు జారి పడిపోవడంతో శ్రీనివాస్ కు గాయాలు కావడం జరిగిందని తెలియడంతో నర్సంపేట పట్టణంలోని తన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు. బహుజన నాయకుడు డ్యాగల శ్రీనివాస్ తన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని శ్రీనివాస్ చెప్పడం జరిగిందని తెలిపారు. బహుజన, బీసీ ఉద్యమ నాయకుడు కోలుకుని మళ్లీ నియోజకవర్గంలో బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నామని మల్లేష్ అన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లుల 4వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఆగస్టు, 22:**

శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి 4వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు చంద్రారెడ్డి గారి ఆహ్వానం మేరకు మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల ఐక్యత, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేలా ఇలాంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన చంద్రారెడ్డిగారికి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొల్తూరి సాయి,దేవరాజు, భాను, కృష్ణ,శేఖర్, రాజు, మధుకర్ రెడ్డి, సంగమేష్, శ్రవణ్ రెడ్డి, రమ మరియు భక్తులు, స్థానిక నాయకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా భూక్యా గోపా నాయక్ ఏకగ్రీవ ఎన్నిక...

### ముఖ్య అతిథిగా పాల్గొన్న గార్లపాటి భరద్వాజ్ రెడ్డి...

**కురవి ఆగస్టు 22 (ప్రజా తీర్పు విలేఖరి)**

మహబూబాబాద్ జిల్లా కురవి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా బంగారిగూడెం గ్రామ పంచాయతీ కి చెందిన యువ నాయకుడు భూక్యా గోపా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్.రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆదేశాలతో ఈ నియామకం జరిగింది.బంగారిగూడెం గ్రామంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు గార్లపాటి భరద్వాజ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని,నూతనంగా ఎన్నికైన గోపా నాయక్ ను కండువా కప్పి,శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గార్లపాటి భరద్వాజ్ రెడ్డి మాట్లాడుతూ..."రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది.రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్టీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారు.గోపా నాయక్ లాంటి యువకులు పార్టీలోకి రావడం శుభపరిణామం.మండలంలో ఎస్టీ సెల్ ను మరింత బలోపేతం చేయాలి" అని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షుడు గోపా నాయక్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్.రాంచంద్రు నాయక్ కి,జిల్లా యువజన నాయకులు భరద్వాజ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.కురవి మండలంలోని ప్రతి గిరిజన గూడెంకు కాంగ్రెస్ పార్టీ పథకాలను తీసుకెళ్తా,పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ నాయకులు,బంగారిగూడెం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,గిరిజన సంఘం పెద్దలు కొత్తూరు (జి) గ్రామం పొనబోయిన వెంకట్ నారాయణ,బంచరాయి తండా విజయ్ మరియు రంజిత్, గుండ్రాతి మడుగు ఉప సర్పంచ్ తురక వెంకటేష్,మాచర్ల సందీప్,అబ్బగాని వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఒక్క అర్హుడి ఓటు గల్లంతు కాకూడదు... సర్ 2 ప్రక్రియలో బి ఎల్ ఏ 2 లు అప్రమత్తంగా ఉండాలి

### సంకినేని వెంకటేశ్వరరావు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 22**

భారతీయ జనతా పార్టీ సూర్యాపేట పట్టణ కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఓటర్ లిస్ట్ సవరణ సర్ 2" కార్యక్రమం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు గారు పాల్గొన్నారు....ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ సర్ 2 ప్రక్రియపై కట్టుదిట్టమైన వ్యూహం బి ఎల్ ఎ-2 లకు దిశానిర్దేశం సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఘట్టమని, ఇందులో ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకూడదని పిలుపునిచ్చారు.. ప్రస్తుతం కొనసాగుతున్న సర్ ప్రక్రియలోని రెండవ దశ (ఫేజ్ 2) ప్రాధాన్యతను ఆయన క్షుణ్ణంగా వివరించారు.జాబితా సవరణల సమయంలో సాంకేతిక కారణాల వల్ల లేదా ప్రతిపక్షాల కుట్రల వల్ల తప్పులు దొర్లే ప్రమాదం ఉందని, తద్వారా ఓటర్లకు నోటీసులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. "నోటీసులు వచ్చిన ప్రతి సందర్భంలోనూ క్షేత్రస్థాయిలో బి ఎల్ ఏ 2లు వెంటనే స్పందించాలి. సదరు ఓటరుకు పూర్తి అండగా నిలిచి, ఎన్నికల అధికారులకు సరైన వివరణలు మరియు ఆధారాలను సమర్పించాలి. ఏ ఒక్క జాతీయవాద ఓటు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా కాపాడాల్సిన పూర్తి బాధ్యత బూత్ స్థాయి ఏజెంట్లపైనే ఉంది" అని సంకినేని గారు స్పష్టం చేశారు.

**సూర్యాపేటకు బుల్లెట్ రైలు కనెక్టివిటీ -- కేంద్రంతో సంప్రదింపులు**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన శంషాబాద్ (హైదరాబాద్) నుండి చెన్నై బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు సూర్యాపేట పట్టణం మీదుగా వెళ్లేలా తాము గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు... అలైన్మెంట్ మరియు ప్రాథమిక సర్వే మ్యాప్‌ల ప్రకారం ఈ బుల్లెట్ రైలు కారిడార్ సూర్యాపేట గుండా సాగేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వ పెద్దలను, రైల్వే ఉన్నతాధికారులను త్వరలోనే స్వయంగా కలవనున్నట్లు ఆయన పేర్కొన్నారు. "ఈ విషయమై ఇప్పటికే కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారిని కలిసి ప్రాథమికంగా చర్చించాము. రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలతో కూడా మాట్లాడడం జరిగింది. సూర్యాపేట ప్రజల దశాబ్దాల రైల్వే కల నెరవేరడమే కాకుండా, బుల్లెట్ ట్రైన్ వంటి మెగా ప్రాజెక్టు ఇక్కడికి వస్తే జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా ఊహించని స్థాయికి ఎదుగుతుంది. దీని సాధన కోసం బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను....

**కాంగ్రెస్ ద్రోహం -- సూర్యాపేటకు తీవ్ర అన్యాయం**

గత మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిపై సంకినేని వెంకటేశ్వరరావు గారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు సూర్యాపేట ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేశారని మండిపడ్డారు. "కాంగ్రెస్ ప్రభుత్వాల ఉదాసీనత మరియు చేతకానితనం వల్లే సూర్యాపేటకు ఇంతవరకు కనీస రైల్వే లైన్ కూడా రాలేకపోయింది... కేవలం ఎన్నికల హామీలకే పరిమితమైన కాంగ్రెస్ నేతలు, ఈ ప్రాంత ప్రయోజనాలను పూర్తిగా పణంగా పెట్టారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన ఈ చారిత్రక అన్యాయం జరిగిందన్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా నాయకులు సలిగంటి వీరేందర్, మండల పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, మాధవరపు అనిల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రామ్ రెడ్డి, పేర్వాల లక్ష్మణరావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ మదీనాగూడ డివిజన్ అధ్యక్షుడిగా కొల్లూరు కుమార్ కురుమ

- నియామక పత్రం అందజేసిన నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

**శేరిలింగంపల్లి, ఆగస్టు 22 ప్రజా తీర్పు**



తెలంగాణ రక్షణ సేన మదీనాగూడ డివిజన్ అధ్యక్షుడిగా కొల్లూరు కుమార్ కురుమ నియమితులయ్యారు.శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆయనకు నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు.మదీనాగూడ ప్రాంతానికి చెందిన కుమార్ కురుమ కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలను సమన్వయం చేస్తున్నారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆశయాలకు అనుగుణంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆయన పనిచేస్తున్నారని నాయకులు కొనియాడారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ.. కుమార్ కురుమ నియామకంతో మదీనాగూడ డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన సూచించారు.

## సోషల్ మీడియాలో బెదిరింపులు

### రామడుగు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

**రామడుగు, ఆగస్టు 22 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తుల మధ్య భూ వివాదం, సోషల్ మీడియాలో బెదిరింపుల వ్యవహారం పోలీస్‌స్టేషన్ వరకు చేరింది. రామడుగు గ్రామ శివారులోని సర్వే నంబర్ 99/ఎ లో ఉన్న 6.36 గుంటల భూమి విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడింది. పోలీసుల వివరాల ప్రకారం.. సదరు భూమి తమ పెద్దమనిషి పొన్నం రామలక్ష్మి పేరున ఉందని పేర్కొంటూ, దానిని గౌడ సంఘం పేరున మ్యుటేషన్ చేయాలని కొందరు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే మరో వర్గం ఆ భూమి తమదేనని పేర్కొంటూ మ్యుటేషన్ చేయవద్దని తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ నేపథ్యంలో గౌడ యువత వాట్సాప్ గ్రూపులో ఇరువర్గాల మధ్య వివాదాన్ని రెచ్చగొట్టేలా అసభ్యకరమైన పోస్టులు చేయడంతో పాటు, పిటిషన్‌ను వెనక్కి తీసుకోకపోతే చంపుతామని బెదిరింపులు చేసినట్లు ఫిర్యాదుదారులు ఆరోపించారు. అలాగే ఈ నెల 20న కొంతమందిని కుల బహిష్కరణ చేయాలని గౌడ సంఘం సమావేశంలో తీర్మానం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక వర్గానికి చెందిన వ్యక్తులతో మాట్లాడిన వారికి రూ.5 వేల జరిమానా విధిస్తామని, వారిని కులం నుంచి బహిష్కరిస్తామని సోషల్ మీడియాలో ప్రచారం చేసినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు. ఈ పోస్టులు, బెదిరింపుల కారణంగా తమకు ప్రాణహాని ఉందని, సామాజికంగా అవమానానికి గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ రామడుగు గ్రామానికి చెందిన పొన్నం సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామడుగు ఎస్ఐ కోదాటి రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## అంగన్వాడీ టీచర్లు, సహాయకుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా -- దళారులను నమ్మి మోసపోవద్దు

### జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 22**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అంగన్వాడీ టీచర్లు, సహాయకుల పోస్టుల భర్తీకి చేపట్టిన ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎటువంటి దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, తమకు పరిచయాలు ఉన్నాయని చెప్పే వ్యక్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకుల ఎంపిక ప్రక్రియకు జిల్లా కలెక్టర్ గారు చైర్మన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశించిన అర్హతలు, రిజర్వేషన్ నిబంధనలు మరియు మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరికి ఉద్యోగం వస్తుందో ముందుగా ఎవరికీ తెలియదని, ఎంపిక పూర్తిగా నిబంధనల ప్రకారం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, దళారులను ఆశ్రయించకుండా అధికారిక ప్రక్రియపై మాత్రమే ఆధారపడాలని సూచించారు. వచ్చే వారంలో అంగన్వాడీ టీచర్లు, సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ముఖాముఖి (ఇంటర్వ్యూ) నిర్వహించే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన వివరాలను అధికారికంగా తెలియజేస్తామని జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా తెలిపారు.

## బొజ్జాయిగూడెం హాస్టల్‌ను ఆకస్మిక తనిఖి.చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

- విధ్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం మెను పై ఎమ్మెల్యే ఆరా....
- హాస్టల్ తరగతి గదులు అకస్మిక తనిఖి, విధ్యార్థులతో ఎమ్మెల్యే మాటమంతి....
- రాత్రి వేళ హాస్టల్ నుండి పిల్లలు బయటకు వెళ్ళడంపై వార్డెన్ పై ఎమ్మెల్యే ఆగ్రహం....

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 22**



ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం ~~~ హాస్టల్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మీకంగా తనిఖీ చేసారు

హాస్టల్ లో విధ్యార్ధులకు అందించే మధ్యాహ్న భోజనంతయారుచేసే, వడ్డించేపరిసరప్రాంతాలను కలియతిరిరి అనంతరం విధ్యార్ధులతో కలిసి సంపక్తి భోజనం ఆరగించారు.కొద్ధి రోజులలో డైనింగ్ హాల్, అందరికి సరిపడా మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తానని విధ్యార్ధులకు హమి ఇచ్చి.పాఠశాల తరగతి గదులను కలియతిరిగారు, హస్టల్ లో విధ్యార్ధులకు అందుతున్న విధ్యా, మౌళిక వసుతులపై ఆరా తీశారు, విధ్యా యొక్క ప్రాముఖ్యతను విధ్యార్ధులకు గుర్తుచేసారుఅనంతరం హస్టల్ ఉఫాధ్యాలతో సమావేశం నిర్వహించి, కొద్ధి రోజుల క్రితం రాత్రి వేళ హస్టల్ నుండి కొందరు విధ్యార్ధులు బయటకు వెళ్ళడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు విధ్యార్ధులకు ప్రజా ప్రభుత్వం కల్పిన మౌళిక అవసరాలు కల్పన విషయంలో, విధ్య విసయంలో ఏలాంటి లోటు పాట్లు జరిగిన తక్షణమే ఉఫాధ్యాలందరిని సస్పెండ్ చేయించేందుకు వెను కాడమని హెచ్చరించారు ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఇల్లందు సొసైటి చైర్మెన్ మెట్ల రామక్రిష్ణ, బొజ్జాయిగూడెం ఉప సర్పంచ్ అరెం కిరణ్,బొజ్జాయిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మూగల మల్లేష్, గౌతం రాజ్ తదితరులు ఉన్నారు



## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లింగ్యా తండా (బి) గ్రామ నివాసి...

- పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోతు నెహ్రూ నాయక్...
- ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర నాయకులు మాలోతు నెహ్రూ నాయక్...

**కురవి ఆగస్టు 22 (ప్రజా తీర్పు విలేఖరి)**

నిరుపేద కుటుంబాన్ని మరోక సారి ఆపదలో ఆదుకున్న తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోతు నెహ్రూ నాయక్ కురవి మండలం లింగ్యా తండా (బి) గ్రామానికి చెందిన బట్టు భావ్ సింగ్ ని హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో శనివారం నాడు పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాలోత్ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ... బట్టు భావ్ సింగ్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని కోరుకుంటున్నాను.నా వంతుగా అవసరమైన మరింత సహాయం కూడా అందిస్తానని భరోసా ఇచ్చారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం,కష్టాల్లో ఉన్న వారికి చేతనైన సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.ప్రజల కష్టాల్లో తోడుగా,ప్రజల కోసం నిరంతరం సేవ చేయ్యడమే ఆయన పని డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు.



## నాలుగు వరసల రోడ్డు విస్తరణకు ఉత్తర్వులు పొడిగింపు

**హుస్నాబాద్ ఆగస్టు 22 రవీందర్ ప్రజా తీర్పు**

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరసల రహదారి విస్తరణ వ్యవహారంలో సుందరగిరి గ్రామంలో చేపట్టిన చర్యలను సవాల్ చేస్తూ బాధిత కుటుంబాలు పిటిషన్ దాఖలు చేసిన విషయం విధితమే. దీనికి సంబంధించి తెలంగాణ హైకోర్టు ఆగస్టు 5న స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఆగస్టు 21న హైకోర్టు లో రిట్ పిటిషన్ పై ఆర్ అండ్ బి, గ్రామపంచాయతీ కీలక బాధ్యులు హాజరు కాలేదు. దీంతో సెప్టెంబర్ 24 వరకు కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద కీలక ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఇండ్లు కోల్పోతున్న బాధితుల పక్షాన హైకోర్టు స్టేటస్ కో సెప్టెంబర్ 30 వరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టులో స్టేటస్ కో ఉత్తర్వులు పొడిగింపు జారీ చేయడం హుస్నాబాద్ నియోజకవర్గంలో మరొకసారి చర్చనీయాంశంగా మారింది.

## 31 మంది జీవితాల్లో వెలుగులు నింపిన జనతా ట్రస్ట్

- విజయవంతంగా ఉచిత కంటి ఆపరేషన్లు
- పేదవాడి కంటి వెలుగు కోసం జనతా ట్రస్ట్ చేస్తున్న సేవకు నిదర్శనం మరోసారి రుజువైంది

**నర్సంపేట టౌన్ ఆగస్టు 22 ప్రజా తీర్పు**



నల్లబెల్లి మండల ప్రజల కోసం జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర ఐ ఫౌండేషన్ ఇండియా, శ్రీ కాంచి కామకోటి మెడికల్ ట్రస్ట్‌లి సహకారంతో నిర్వహించిన భారీ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. ఈ శిబిరంలో వందల మంది కంటి పరీక్షలు చేయించుకోగా, వైద్యుల సూచన మేరకు 31 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వెంటనే వారిని ప్రత్యేక వాహనంలో హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించి, అత్యాధునిక పద్ధతిలో విజయ వంతంగా కంటి ఆపరేషన్లు నిర్వహిం చారు. ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని, తిరిగి కంటి చూపు పొంది, ఆరోగ్యంగా ఈరోజు నల్లబెల్లికి తిరిగి వచ్చిన 31 మంది లబ్ధిదారులు. గత కొన్ని సంవత్సరాలుగా దృష్టి లోపంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందులతో ఆపరేషన్ చేయించుకోలేక ఇంటికే పరిమితమైన 31 మంది బాధితులు ఈ రోజు కంటి వెలుగు పొందిన లబ్ధిదారుల ఆనందం మాటల్లో చెప్పలేనిది! జనతా ట్రస్ట్ వల్లే మాకు మళ్ళీ చూపు వచ్చింది. జనతా ట్రస్ట్ చైర్మన్ డా॥ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కిలి జీవితాంతం రుణపడి ఉంటాం" అంటూ కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవే మా లక్ష్యం –ప్రజల ఆరోగ్యమే మా బాధ్యత– జనతా ట్రస్ట్ ఈ సందర్భంగా జనతా ట్రస్ట్ చైర్మన్ లిరాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ "పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించడమే మా లక్ష్యం. 31 మంది జీవితాల్లో వెలుగులు నింపడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తాము" అని తెలిపారు.

# చిన్నారుల రక్షణ.. అందరి బాధ్యత

### బాలల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 22**





సమాజంలో చిన్నారులకు సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) చైర్‌పర్సన్ పి.లక్ష్మీ శారద స్పష్టం చేశారు. శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో.. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు (జిల్లా బాలల పరిరక్షణ అధికారులు) నిర్వహించిన ఒక రోజు అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహలతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. ఈ దశలో పిల్లలకు కేవలం తిండి, నిద్ర, చదువు మాత్రమే సరిపోవని.. వారి మానసిక, భావోద్వేగ ఎదుగుదలకు తగిన ప్రేమ, సంరక్షణ, సమాన అవకాశాలు అందించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కు, ఆరోగ్యం, రక్షణను ప్రతి బాలుడికి అందేలా చూడాలన్నారు. చిన్న వయసులోనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు. అదే సమయంలో మగపిల్లలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వారి సమస్యలను తెలుసుకుని తగిన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. పాఠశాలల్లో నమ్మకమైన వాతావరణం ఉండాలి.. బడిలో విద్యార్థులు తమ సమస్యలను భయం లేకుండా ఉపాధ్యాయులతో పంచుకునేలా నమ్మకమైన వాతావరణాన్ని సృష్టించాలని జడ్జి సూచించారు. సమాజంలో ఉన్న దురాచారాలు, వేధింపుల నుంచి పిల్లలను కాపాడటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్జి ల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. బడులు, వసతి గృహాల్లో పిల్లల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల ఆలోచనా విధానం రూపుదిద్దుకునే దశ అని.. ఈ సమయంలో వారిపై సోషల్ మీడియా, ఇంటర్నెట్ ప్రభావం పడకుండా ఉపాధ్యాయులు గమనించాలని సూచించారు. తరగతి గదుల్లో హింస, వేధింపులు వంటి వాటిని గుర్తించి బాధితులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. పాఠశాల ప్రార్థనా సమయాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం, వివిధ బాధ్యతలు అప్పగించడం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, గురుకులాల ఒప్పందం ప్రకారం ఎంపిక చేసిన ఉపాధ్యాయులను చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా గుర్తిస్తూ ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. డ్రగ్స్ కల్చర్‌కు దూరంగా ఉండాలి: ఎస్పీ కె. నరసింహ జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ద్వారా మహిళలు, చిన్నారుల రక్షణ కోసం పోలీస్ భరోసా, పోలీస్ అక్క, షీ టీమ్స్ వంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా నడుస్తున్నాయని వివరించారు. చిన్నారులు ఎలాంటి వ్యసనాలకు, డ్రగ్స్‌కు లోనుకాకుండా జాగ్రత్తపడితేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు పలికారు. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఫార్హీన్ కౌసర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమత, జువెనైల్ జస్టిస్ బోర్డ్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అపూర్వ రవళి, జిల్లా అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రవికుమార్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎం. స్రవంతి, డీడబ్ల్యూఓ నరసింహారావు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గురువు వృత్తి ఎంతో విలువైనది

- ప్రధానోపాధ్యాయులు ఉద్యోగవిరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 22**

కందగట్ల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి ఈరోజు ఉద్యోగ విరమణ పొందిన వాడపల్లి మురళీకృష్ణ గారికి కందగట్ల పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు హాజరై దంపతులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని గురువులు భవిష్యత్తు వనరులను తీర్చి దిద్దుతారని అన్నారు. ఉపాధ్యాయునిగా మురళీకృష్ణ గారు ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని అతని వద్ద విద్యను అభ్యసించిన ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై, ఆయనను సత్కరించడం నాకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. మురళీకృష్ణ సార్ మా సొంత గ్రామంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సమయంలో నేను ఇంటర్మీడియట్ చదువుతున్నాను. ఆ సమయంలో సార్ అందించిన మోటివేషన్, మార్గదర్శకత్వం, ప్రోత్సాహం మరియు సహకారం నా జీవితంలో ఎంతో ప్రభావం చూపాయి. సార్ నాకు ప్రత్యక్షంగా పాఠాలు బోధించకపోయినా, ఆయనను నేను ఎప్పుడూ నా గురువుగానే భావించాను. ఉపాధ్యాయ వృత్తి అనేది అత్యంత గౌరవప్రదమైనదే కాకుండా, ఎంతో బాధ్యతతో కూడుకున్న వృత్తి. ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో విద్యను బోధించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను కూడా నిర్వర్తిస్తారు. మురళీకృష్ణ సార్ ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టి, అంచెలంచెలుగా ఎదుగుతూ, తన ప్రతిభ, అంకితభావం మరియు సేవా తత్పరతతో ప్రధానోపాధ్యాయుని స్థాయికి చేరుకుని, ఈ రోజు పదవీ విరమణ పొందడం ఎంతో అభినందనీయం. పదవీ విరమణ అనేది సేవకు ముగింపు కాదు, ఒక కొత్త అధ్యాయానికి ఆరంభం అన్నారు. ఇన్నేళ్లుగా సంపాదించిన అపారమైన జ్ఞానం, అనుభవం మరియు విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందిస్తూ, భావి సమాజానికి మరింతగా ఉపయోగపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అలాగే, పదవీ విరమణ అనంతరం సార్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, ఆనందంగా, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఉపాధ్యాయుని సేవకు పదవీ విరమణ ఉండొచ్చు... కానీ ఆయన బోధించిన విలువలకు, ఆయన చూపిన మార్గానికి ఎప్పటికీ పదవీ విరమణ ఉండదు అన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లిలో బయోడైవర్సిటీ పార్క్ ఘన ప్రారంభోత్సవం

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 22**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లిలో శనివారం రోజు బయోడైవర్సిటీ పార్క్ (జీవ వైవిధ్య ఉద్యానవనం) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. చందన తెలిపారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో, ఎ. దేవసేన, ఐ.ఏ.ఎస్. ప్రోత్సాహంతో మరియు సత్సంగ్ ఫౌండేషన్ ఇండియా కు చెందిన ప్రవీణ్, కమరుద్దీన్ సహకారంతో, ఈ బయోడైవర్సిటీ పార్క్‌ను ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఈ బయోడైవర్సిటీ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలభాస్కర్, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐ.ఏ.ఎస్. ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలను నాటారు. ఈ బయోడైవర్సిటీ పార్క్‌లో మొత్తం 1,500 మొక్కలను నాటడం జరిగింది. ఈ మొక్కల సంరక్షణ మరియు పరిరక్షణ బాధ్యతలను సత్సంగ్ ఫౌండేషన్ ఇండియా నిర్వహిస్తుందని ప్రిన్సిపాల్ డా. ఎన్. చందన తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలభాస్కర్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించారు. అనంతరం, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ , ఐ.ఏ.ఎస్., మొక్కలను నాటిన తరువాత విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. సివిల్ సర్వీసెస్‌లో విజయాన్ని సాధించి ఐ.ఏ.ఎస్. అధికారి కావడానికి అవసరమైన కృషి, పట్టుదల, ప్రణాళికాబద్ధమైన చదువు గురించి వివరించడంతో పాటు, తాను ఐ.ఏ.ఎస్. సాధించిన ప్రయాణంలోని వ్యక్తిగత అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. వారి ప్రసంగం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కరుణాకర్ మరియు అధ్యాపకులు, సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు, ఇతర విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి పైలట్ ప్రాజెక్టును ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లిలో ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డా.ఎన్.చందన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లి.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పల్లెకు పొన్నం అన్న.

- గ్రామాల్లో విస్తృత పర్యటన, ప్రజల సమక్షంలో సమీక్ష

**హుస్నాబాద్ ఆగస్టు 22 రవీందర్ ప్రజా తీర్పు**



గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కన్నపేట మండలంలోని పెద్ద తండా, మోత్కులపల్లి, మంచినీళ్ల బండ, కేశవపూర్, గొల్లపల్లి, మల్లంపల్లి, చౌటపల్లి గ్రామాలలో శనివారం పర్యటించారు. గ్రామాలను సందర్శిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. పెద్ద తండా నుండి అవ్వకుంట వరకు నిర్మించనున్న రోడ్డుకు రూ. 2.05 శంకుస్థాపన చేశారు. రూ. 20 లక్షలతో పూర్తిచేసిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. నీటి సంరక్షణకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జలసిరి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నియమించుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అదనపు ఆదాయం వస్తున్న కారణంగా ఆ దిశగా దృష్టి సారించాలని కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా ప్రతి గ్రామానికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మాట ఇచ్చి తప్పని నాయకుడిగా గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్లకు ఈనెల 31 వరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మోత్కులపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం, ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు. గ్రామానికి మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించారు. కట్కూర్ ఎక్స్ రోడ్ నుంచి మోత్కులపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 21 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. మంచినీళ్ల బండ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి చెప్పారు. మంచినీళ్ల బండ నుండి యాటకార్లపల్లి వరకు రూ. 2.05 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. కేశవాపూర్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పీఎం సూర్యఘర్ పథకం కింద ఇళ్లపై సోలార్ పవర్ ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవచ్చు అని చెప్పారు. అనంతరం గొల్లపల్లి గ్రామ అభివృద్ధి పై మంత్రి సమీక్షించారు. వినతి పత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. జల సంరక్షణ మరియు వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో మధుసూదన్, సంబంధిత శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారత్ ఖేల్ ఖతం

## 1-3 నెదర్లాండ్స్ చేతిలో ఓటమి

- సెమీస్ ఆశలు గల్లంతు
- నేడు ఆసీస్‌తో అమ్మాయిల మ్యాచ్

**భారత్ ఖేల్ ఖతం పురుషుల హాకీ ప్రపంచకప్‌లో భారత్‌కు మళ్లీ నిరాశే. మెగా టోర్నీలో ఐదు దశాబ్దాల తర్వాత చాంపియన్‌గా నిలవాలని ఆశించిన జట్టు పోరాటం సెమీఫైనల్ చేరకుండానే ముగిసింది. శనివారం కచ్చితంగా నెగ్గాల్సిన రెండో రౌండ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా 1-3తో ఒలింపిక్ చాంప్ నెదర్లాండ్స్ చేతిలో పరాజయం పాలైంది.**



పురుషుల హాకీ ప్రపంచకప్‌లో భారత్‌కు మళ్లీ నిరాశే. మెగా టోర్నీలో ఐదు దశాబ్దాల తర్వాత చాంపియన్‌గా నిలవాలని ఆశించిన జట్టు పోరాటం సెమీఫైనల్ చేరకుండానే ముగిసింది. శనివారం కచ్చితంగా నెగ్గాల్సిన రెండో రౌండ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా 1-3తో ఒలింపిక్ చాంప్ నెదర్లాండ్స్ చేతిలో పరాజయం పాలైంది. ఆఖరి 10 నిమిషాల్లో చేసిన పొరపాట్లు మన జట్టును దెబ్బతీశాయి. తొలి రెండు క్వార్టర్స్‌లో డిఫెండర్లు డచ్ దాడిని సమర్థవంతంగా అడ్డుకోవడంతో ఫస్టాఫ్ 0-0తో ముగించింది. కానీ, ద్వితీయార్థంలో డచ్ టీమ్ వరుస ఫీల్డ్ గోల్స్‌తో విరుచుకుపడింది. 41వ నిమిషంలో టెల్గెన్‌క్యాంప్, 51వ నిమిషంలో హుడెమేకర్స్ చెరో గోల్ కొట్టగా.. తర్వాతి నిమిషంలోనే లభించిన పెనాల్టీ కార్నర్‌ను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ డ్రాగ్ ఫ్లిక్‌తో గోల్ చేసి భారత శిబిరంలో ఆశలు రేపాడు. కానీ, 55వ నిమిషంలో థిజ్స్ వాన్ డామ్ సునాయాస గోల్ కొట్టి నెదర్లాండ్స్ విజయాన్ని ఖాయం చేశాడు. దాంతో, హాకీ ప్రపంచకప్ చరిత్రలో భారత్ ఒక్కసారి కూడా ఓడని రికార్డును డచ్ టీమ్ కొనసాగించింది. కాగా, మహిళల టోర్నీలో ఆదివారం జరిగే మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో భారత్ పోటీ పడనుంది. ఇందులో గెలిస్తే సెమీస్ చేరుతుంది.




## వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగలు అరెస్ట్

- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు, హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**హుస్నాబాద్ ఆగస్టు 22 రవీందర్ ప్రజా తీర్పు**

గత నెల రోజులుగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను కోహెడ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళితే... సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన పెసరు పర్శరాములు, వెంకటేశ్వరపల్లికి చెందిన రేగుల శ్రీనివాస్ కలిసి రాత్రి వేళల్లో గుండారెడ్డిపల్లి, బస్వాపూర్, కోహెడ గ్రామాల్లో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం, వెండి వస్తువులు, నగదు దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం గం. 3 సమయంలో ధర్మసాగర్‌పల్లి రోడ్డులోని కోహెడ చెరువు కట్ట వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఇద్దరినీ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కే. శ్రీధర్, ఎస్సై పి. అభిలాష్ పోలీసులు తెలిపారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన కోహెడ ఎస్ఐ, ఏ ఎస్సై మొగిలి నాయక్, హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుళ్లు రవి నాయక్, జీవన్‌లను హుస్నాబాద్ సీఐ అభినందించారు. కాగా దొంగలను పట్టుకోవడంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన పోలీసులు మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## ప్రత్యర్థి ఆటగాడిని కొట్టిన మెస్సీకి జరిమానా



వాషింగ్టన్: మేజర్ లీగ్ సాకర్ (ఎంఎల్ఎస్) టోర్నీలో అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం, ఇంటర్ మయామి స్టార్ ప్లేయర్ లియోనల్ మెస్సీ క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడ్డాడు. ఫిలడెల్ఫియా యూనియన్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రత్యర్థి ఆటగాడు క్వయిన్ సులివాన్ మెడపై కొట్టినందుకుగాను మెస్సీపై ఎంఎల్ఎస్ క్రమశిక్షణా కమిటీ జరిమానా విధించింది. అయితే జరిమానా మొత్తాన్ని లీగ్ వెల్లడించలేదు. ఇరు జట్ల మధ్య 2-2తో డ్రా అయిన ఈ మ్యాచ్ ఇంజూరీ టైమ్ ఆఖరి నిమిషాల్లో చెలరేగిన వివాదంలో మెస్సీ, క్వయిన్ గొడవ పడ్డారు. ఆ సమయంలో ఆగ్రహానికి లోనైన మెస్సీ.. క్వయిన్ మెడ వెనుక భాగంలో కొట్టాడు. ఈ ఘటనపై వీడియో ఫుటేజ్‌ను పరిశీలించిన ఎంఎల్ఎస్ క్రమశిక్షణా కమిటీ మెస్సీపై జరిమానా విధించినట్టు తెలిపింది.

## అష్రఫ్ గన్యానికి రెండు పతకాలు



డెక్కన్ ఎలైట్ ఓపెన్ బిగ్‌బోర్ గ్రాండ్ ప్రి షూటింగ్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ రైఫిల్ షూటర్ మహమ్మద్ అష్రఫ్ గన్యాని సత్తా చాటాడు. **300 మీటర్ల రైఫిల్ ప్రోన్ వ్యక్తిగత విభాగంలో 273/300 స్కోరుతో రెండో స్థానంతో రజతం నెగ్గాడు. తెలంగాణ స్టేట్ షూటింగ్ చాంపియన్‌షిప్స్ 300మీటర్ల రైఫిల్ ప్రోన్ విభాగంలో మూడో స్థానంతో కాంస్యం అందుకున్నాడు.**

## స్టార్క్ సిక్సర్.. బంగ్లా 64 ఆలౌట్



తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై చారిత్రక విజయం సాధించిన బంగ్లాదేశ్ రెండో టెస్టులో ఘోరంగా తడబడింది. శనివారం మొదలైన ఈ మ్యాచ్‌లో ఆసీస్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ (6/12) దెబ్బకు తొలి ఇన్నింగ్స్‌లో 34 ఓవర్లలో 64 పరుగులకే కుప్పకూలింది. తొలి బంతికే వికెట్ల ఖాతా తెరిచి.. 22 బంతుల్లోనే ఐదు వికెట్ల హాల్ సాధించిన స్టార్క్ ధాటికి బంగ్లా టాప్-6 బ్యాటర్లలో నలుగురు సున్నా చుట్టారు. చివరి బ్యాటర్ షోరిఫుల్ ఇస్లాం (14) టాప్ స్కోరర్. అనంతరం ఆసీస్ 40 ఓవర్లలో 165/8 స్కోరుతో తొలి రోజు ముగించింది. గ్రీన్ (51 బ్యాటింగ్), స్మిత్ (42) రాణించారు. బంగ్లా బౌలర్లలో షోరిఫుల్ (6/35) ఆరు వికెట్లు తీశాడు.



## దుమ్ములేసి పోద్ది చూడు జాతరా

వివేక్ దండు, సంగీర్తన విపిన్ జంటగా నటిస్తున్న చిత్రం 'పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్'. గ్రామీణ నేపథ్యంలో పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రానికి సి.హెచ్.రవికిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని సినిమాలోని తొలిపాట 'మెగాసాంగ్'ను రిలీజ్ చేశారు. ఈ సినిమాలో హీరో మెగా క్రామేడ్స్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కనిపించనున్నారు. ఫ్యాన్స్ చెప్పే స్లోగన్స్ కలబోతగా ఈ పాటను రూపొందించారు. 'బాసుకు దండేసి బొట్టుపెట్టరా, దుమ్ము లేసి పోద్ది చూడు జాతరా' వంటి లైన్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎల్.రాజా, నిర్మాత: పి.వివేకానంద్ వర్మ.

## శారీలో అతిథి శంకర్ అందాలు



## నా దృష్టిలో ఎప్పటికీ ఆయనే అసలైన హీరో..

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు నేడు (ఆగస్ట్ 22). సినీరంగంలో మెగా అభిమానులకు ఈరోజు పండగ వాతావరణమనే చెప్పాలి. ఈ సందర్భంగా ఆయనకు సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అలాగే ఆయన తమ్ముడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం చిరుతో తనకున్న అనుబంధం, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సుధీర్ఘ ట్వీట్ చేశారు. అలాగే చిన్నప్పటి ఫోటోస్, స్పెషల్ వీడియో షేర్ చేస్తూ తనకు ప్రాణమైన అన్నయ్యకు బర్త్ డే విషెస్ చెప్పారు. " అన్నయ్య గురించి ఆలోచించడం ఎప్పుడూ నాకు అమితమైన ఆనందానని ఇస్తుంది. ఆయన నర్సాపూర్ కాలేజీ చదువుకునే రోజుల్లో వేసవి సెలవులకు ఇంటికి వస్తే మా ఇంట్లో పండగ వాతావరణం ఉండేది. సెలవులు ముగిసి ఆయన మళ్లీ కాలేజీకి వెళ్తుంటే ఇల్లంతా బోసిపోయినట్లు ఉండేది. ఆయన పక్కన నడుస్తుంటే ప్రపంచంలోఅత్యంత ముఖ్యమైన వ్యక్తితో కలిసి నడుస్తున్నట్లు అనిపించేది. ఆయనను అభిమానంతో ఆరాధించేవాడిని. వెండితెరపై హీరో కాకముందే నా దృష్టిలో ఆయనే అసలైన హీరో"అంటూ రాసుకొచ్చారు. అన్నయ్య పెళ్లయినప్పుడు ఆయన మాకు దూరమైపోతారేమోనని ఒక గదిలో కూర్చుని ఏడుస్తుంటే.. వదినను నా దగ్గరకు తీసుకొచ్చి రా ఈరోజు నీకో పెద్ద మనిషిని పరిచయం చేస్తాను అంటూ నన్ను ఆటపట్టించాడు. నా ఏడుపుకు కారణం తెలిసి ఇద్దరూ నవ్వుకున్నారు. తర్వాత నన్ను మద్రాసుకు తీసుకెళ్లి వారు చూపించిన ప్రేమ మాటల్లో చెప్పలేను. మద్రాసు ఎండల్లో ఉక్కపోతలో 18 గంటలపాటు కష్టపడి చెమటతో తడిసిన దుస్తులతో అర్ధరాత్రి నిలబడే ఓపిక కూడా లేని స్థితిలో ఆయన ఇంటికి రావడం నేను చూశాను. ఆయన త్యాగాల మీద బతుకుతున్నందుకు ఎంతో గిల్టీగా ఫీలయ్యేవాడిని.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020